నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com


గ్రేటర్ హైదరాబాద్

18 వ వసంతంలోకి

సోమవారం 24 మార్చి 2025 పేజీలు 9





## డ్రైనేజీ సమస్యను పరిష్కరించండి

**వీరన్న గుట్ట శిరిడి సాయి నగర్ కాలనీ వాసులు ఎమ్మెల్యేకు వినతి**



హయత్ నగర్, మేజర్ న్యూస్: డ్రైనేజీ సమస్యను పరిష్కరించాలని మనసురాబాద్ డివిజన్ పరిధిలోని వీరన్న గుట్ట శిరిడి సాయి నగర్ కాలనీ ప్రజలు ఆదివారం ఎల్బీనగర్ ఎమ్మెల్యే దేవీ రెడ్డి సుధీర్ రెడ్డిని కలిశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాలనీలో దాదాపు 100 ఇండ్లకు డ్రైనేజీ పైప్లైన్ ప్రైవేట్ ల్యాండ్ నుండి వెళ్లవలసి వస్తున్నందున వారితో మాట్లాడి సమస్యను పరిష్కరించాలని కోరారు. దీనికి ఎమ్మెల్యే సానుకూలంగా స్పందించారు. కార్యక్రమంలో డివిజన్ నాయకులు, కాలనీ అధ్యక్షులు, స్థానికులు తదితరులు పాల్గొన్నారు.

## సీసీ రోడ్డు పనులకు శంకుస్థాపన

**ఎమ్మెల్యే గాంధీ, కార్పొరేటర్ ఉప్పలపాటి శ్రీకాంత్**



మియాపూర్,మేజర్ న్యూస్ : మియాపూర్ డివిజన్ పరిధిలోని శ్రీ సాయి నగర్, డాక్టర్స్ రెడ్డీస్ కాలనీ,హెచ్ఎంటి స్వర్ణపూరి కాలనీలలో రూ. 1 కోటి 26 లక్షల 80 వేల రూపాయల తో నూతన సీసీ రోడ్ల పనులకు స్థానిక నాయకులతో కలసి పిఏసీ చైర్మన్, శాసన సభ్యుడు ఆరెకపూడి గాంధీ, మియాపూర్ డివిజన్ కార్పొరేటర్ ఉప్పలపాటి శ్రీకాంత్ లు ముఖ్య అతిథిలుగా పాల్గొని శంకుస్థాపనలు చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గాంధీ మిగతా 2లో

## స్థానిక ఎన్నికల్లో విజయమే లక్ష్యం

**పార్టీ శ్రేణులకు కాంగ్రెస్ నేతల పిలుపు**



అమీర్ పేట,మేజర్ న్యూస్: స్థానిక సంస్థల ఎన్నికల్లో విజయమే లక్ష్యంగా పని చేద్దామని పార్టీ శ్రేణులకు కాంగ్రెస్ నేతలు పిలుపునిచ్చారు.సికింద్రాబాద్ పార్లమెంట్ నియోజకవర్గ పరిధిలోని ఐదు అసెంబ్లీ స్థానాల నాయకులు, కార్యకర్తలతో జై బాపు, జై భీమ్, జై సంవిధాన్ అభియాన్ సన్నాహాక సమావేశాన్ని మిగతా 2లో

# నాణ్యమైన వైద్య సేవలు అందించాలి

**• ప్రజల మన్ననలు పొందాలి • ఆయుష్మాన్ రిహబిలిటేషన్ సెంటర్ ప్రారంభోత్సవంలో మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు**



వనస్థలిపురం,మేజర్‌న్యూస్ః ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు అందించడం ద్వారా ఆయుష్మాన్ రిహబిలిటేషన్ సెంటర్ (హాస్పిటల్ ) ప్రజల మన్ననలు పొందాలని తద్వారా గుడ్ విల్ సాధించాలని ఐ.టి, పరిశ్రమల శాఖా మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు ఆకాంక్షించారు. పెరుగుతున్న సాంకేతికతకు అనుగుణంగా అదునాతన ఎక్విప్‌మెంట్స్ ద్వారా హైదరాబాద్ నగర ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు అందించడం కోసం రిహబిలిటేషన్ సెంటర్‌ను ఏర్పాటు చేయడం అభినందనీయమన్నారు. వనస్థలిపురం ఎఫ్.సి.ఐ కాలనీలో నూతన ఏర్పాటు చేసిన ఆయుష్మాన్ రిహబిలిటేషన్ సెంటర్ (హాస్పిటల్ ) ను ఆదివారం ఉదయం మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు, ఎల్బీనగర్ శాసనసభ్యులు దేవిరెడ్డి సుదీర్‌రెడ్డిలు ముఖ్య అతిథులుగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పేద వారికి మానవతా దృక్పదంతో సేవలందించాలని సూచించారు. రిహబిలిటేషన్ సెంటర్ ద్వారా ప్రతి ఒక్కరికి మెరుగైన వైద్యాన్ని అందించి ఆరోగ్యాన్ని రక్షించే విధంగా వారికి భరోసా కల్పించాలన్నారు. ఆయుష్మాన్ రిహబిలిటేషన్ సెంటర్ 40 పడకల ఆసుపత్రి అని, 8 ఐ.సి.యు బెడ్‌లతో 24 గంటల వైద్య సదుపాయాలతో హాస్పిటల్‌ను ఏర్పాటు చేశామని ఆసుపత్రి వైద్యులు డా. జి.వి.ఆర్.కె గౌడ్, డా. రాజేందర్‌కుమార్, డా. కృష్ణారెడ్డి, డా. విజయ్‌లు తెలిపారు. రిహబిలిటేషన్ సెంటర్‌లో న్యూరాలజిస్ట్ క్రిటికల్ సేవలు, అధునాతన ఎక్విప్‌మెంట్స్‌తో ఫిజియోథెరపి సేవలు, క్యాన్సర్ రోగులకు సంబంధించి నొప్పి నివారణ కోసం డిస్పెన్సరీ అనుమతి ఉందని వారు తెలిపారు. ఫిజియోథెరిపిలో చాలా అడ్వాన్స్‌డ్ చికిత్సను అందిస్తామని ఈసందర్భంగా వైద్యులు వెల్లడించారు. ఈ కార్యక్రమంలో వనస్థలిపురం కార్పోరేటర్ రాగుల వెంకటేశ్వర్‌రెడ్డి, నాయకులు సామ రంగారెడ్డి, వనపల్లి శ్రీనివాస్‌రెడ్డి, ముద్దగౌని రామ్మోహన్‌గౌడ్, మాజీ కార్పోరేటర్ జిట్టా రాజశేఖర్‌రెడ్డి పలు పార్టీలకు చెందిన నాయకులు పాల్గొన్నారు.

# బీసీ పొలిటికల్ జేఏసీ రైతు విభాగం ఏర్పాటు

- కన్వీనర్‌గా పాండురంగ యాదవ్ నియామకం
- రైతుల ఆత్మహత్యలు పూర్తిగా నివారించాలి
- పంటల బీమా పథకాన్ని పటిష్టంగా అమలు చేయాలి
- అకాల వర్షాల వలన నష్టపోయిన రైతులకు వెంటనే పరిహారం చెల్లించాలి
- నాణ్యమైన విత్తనాలు మరియు ఎరువులు పంపిణీ చేయాలి
- రైతు విభాగం ఆవిర్భావ సమావేశంలో రాచాల యుగంధర్ గౌడ్



హిమాయత్ నగర్, మేజర్ న్యూస్ : రైతుల ఆత్మహత్యల నివారణకు ఉన్నతాధికారులతో కమిటీ ఏర్పాటు చేసి, రైతుల ఆత్మహత్యలు పూర్తిగా నివారించాలని బీసీ పొలిటికల్ జెఎసి స్టేట్ చైర్మన్ రాచాల యుగంధర్ గౌడ్ ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.ఆదివారం హైదరాబాద్, బషీర్ బాగ్ ప్రెస్ క్లబ్లో బీసీ పొలిటికల్ జెఎసి రైతు విభాగం ఆవిర్భావ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రైతు విభాగం రాష్ట్ర కన్వీనర్ గా మక్తల్ నియోజకవర్గానికి చెందిన మారమోని పాండురంగ యాదవ్ ని రాచాల నియమించారు. అనంతరం రాచాల మాట్లాడుతూ.. పంటల బీమా పథకాన్ని పటిష్టంగా అమలు చేసి, అకాల వర్షాల వలన నష్టపోయిన రైతు లకు వెంటనే రైతు పరిహారం చెల్లించేలా చర్యలు చేపట్టాలన్నారు.జిల్లాల వారీగా నష్టపోయిన మిగతా 2లో

# శ్రీ విశ్వావసు నామ సంవత్సర పంచాంగం ఆవిష్కరణ

నిజాంపేట్ మేజర్ న్యూస్ : కూకట్పల్లి, శాంతినగర్ భారత వికాస్ పరిషత్ నందు శ్రీ వేద దార్మిక సేవ సమితి ఆధ్వర్యంలో జరుగుతున్న భాగవత సప్తాహంలో భాగంగా సంపన్ముడుంబై వెంకటాచార్యులుచే గణించిన నూతన సంవత్సర శ్రీ విశ్వావసు నామ సంవత్సర పంచాంగం ఆవిష్కరణ కార్యక్రమం ఆదివారం సమితి రాష్ట్ర అధ్యక్షులు కొండపాక కృాష్ణమాచార్య ఆధ్వర్యంలో జరిగింది. ఈ సందర్భంగా భక్తులందరికి పంచాంగాలు ఉచిత పంపిణి చేశారు. ఈ కార్యక్రమంలో అస్తవధాని కులాశేఖరాచార్యులు, సముద్రాల వేణుగోపాల చార్యులు, మాజీ మున్సిపల్ చైర్మన్ సిహెచ్ హనుమంత రావు, వివి నగర్ కార్పొరేటర్ మాధవరం రోజా దేవి రంగారావు, సాధన నర్సింహా చార్యులు, సిహెచ్ కృాష్ణమాచార్యులు, భక్తులు పాల్గొన్నారు.



## వినియోగదారుల అభిరుచికే ప్రాధాన్యం ఇవ్వాలి : కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్



గచ్చిబౌలి,మేజర్ న్యూస్ : స్వయం ఉపాధి మార్గం ఎంచుకుని పది మందికి ఉపాధి కల్పించే దిశగా అడుగులు వేయడం అభినందనీయమని శేరిలింగంపల్లి డివిజన్ కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ అన్నారు.ఆదివారం శేరిలింగంపల్లి డివిజన్ సెంట్రల్ పార్క్ ఫేస్ -2 లో నూతనంగా ఏర్పాటు చేసిన కర్షక ( ) ఆర్గానిక్ స్టోర్ ను కార్పొరేటర్ రాగం ముఖ్య అతిధులుగా పాల్గొని ప్రారంభించారు.. ఈ సందర్భంగా కార్పొరేటర్ రాగం మాట్లాడుతూ... స్వయం ఉపాధి మార్గం ఎంచుకుని పది మందికి ఉపాధి కల్పించే దిశగా అడుగులు వేయడం అభినందనీయమని అన్నారు. ధరలు, నాణ్యత విషయంలో వినియోగదారులు నమ్మకాన్ని పెంచే విధంగా వ్యాపారం నిర్వహించి అభివృాఎద్ధి సాధించాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో నిర్వాహకులు మల్లారెడ్డి, గంగాధర్, నాగేశ్వర రావు, శ్రీనివాస్ రావు, ప్రసాద్, వైజయంతి, నీలిమ, నాగలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.


# చందానగర్ డివిజన్‌లో మౌలిక వసతుల కల్పనకు కృషి

## డివిజన్‌లో సీసీ రోడ్లకు ఎమ్మెల్యే గాంధీ,కార్పొరేటర్ మంజుల రఘునాథ్ రెడ్డి శంకుస్థాపనలు

చందానగర్,మేజర్ న్యూస్ : చందానగర్ డివిజన్ సమగ్ర అభివృాఎద్ధికి చర్యలు తీసుకుంటున్నామని రూ.కోట్లు వెచ్చించి అభివృాఎద్ధి పనులు చేపడుతున్నామని పీఏసీ చైర్మన్,ఎమ్మెల్యే గాంధీ అన్నారు.ఆదివారం డివిజన్ వివిధ ప్రాంతాల్లో రూ. 2 కోట్ల 5 లక్షల రూపాయలతో చేపట్టనున్న సీసీ రోడ్ల నిర్మాణ పనులకు ఎమ్మెల్యే గాంధీ కార్పొరేటర్ మంజుల రఘునాథ్ రెడ్డితో కలిసి శంకుస్థాపనలు చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే గాంధీ మాట్లాడుతూ డివిజన్ లో మౌలిక వసతుల కల్పనకు ప్రాధాన్య మిస్తున్నామని చెప్పారు.దీప్తి శ్రీ నగర్, శాంతి నగర్,కెఎస్ఆర్ ఎన్క్లేవ్ కాలనీ లలో రూ.1 ఒక కోటి.25 లక్షలు,వేముకుంట , సత్య ఎన్క్లేవ్ లో రూ98.00 లక్షలతో పనులు ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో నాయకులు, కార్యకర్తలు, కాలనీ వాసులు, కాలనీల అసోసియేషన్ సభ్యులు,మహిళలు తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



## శ్రీ మల్లికార్జున స్వామి దేవాలయంలో ఎమ్మెల్యే గాంధీ ప్రత్యేక పూజలు






హఫీజ్ పెట్,మేజర్ న్యూస్ : చందానగర్ గంగారాంలో గల శ్రీ మల్లికార్జున స్వామి దేవాలయంలో నిర్వహించిన శ్రీ గంగారాం మల్లన్న స్వామి వారి కల్యాణ మహోత్సవం కార్యక్రమంలో ఎమ్మెల్యే గాంధీ, సీనియర్ నాయకులు రఘునాథ్ రెడ్డి,స్థానిక కాలనీ వాసులు, నాయకులతో కలిసి స్వామి వారికీ ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో నాయకులు నాగరాజు, ఓ.వెంకటేష్ ,రాజశేఖర్ రెడ్డి, నరేందర్ బల్లా, సత్తయ్య, రాజు, శ్రావణ్, మల్లేష్, మహేష్,సాయి కిషోర్, శివ, కంది రాము ఆలయ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## బ్యాట్మెంటన్ లీగ్ ప్రైస్ డిస్ట్రిబ్యూషన్ కార్యక్రమానికి కొలన్ శ్రీనివాస్ రెడ్డికి ఆహ్వానం



నిజాంపేట్ మేజర్ న్యూస్ : శ్రీనివాస్ నగర్ కాలనీ వాసులు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఆదివారం కొలన్ శ్రీనివాస్ రెడ్డిని కలిశారు. ఈ సందర్భంగా మార్చ్ 29వ తారీకు జరగనున్న బ్యాట్మెంటన్ లీగ్ ప్రైస్ డిస్ట్రిబ్యూషన్ కార్యక్రమానికి ముఖ్యఅ తిథిగా విచ్చేయాలని ఆహ్వానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మోరం పూడి శ్రీనివాసరావు, పూర్ణచంద్రరావు, జీవన్, పవన్, సునీల్, సత్య, నవీన్, కపిలేశ్వర రావు, అరుణ్, శివ తదితరులు పాల్గొన్నారు.

# సీసీ రోడ్డు పనులకు శంకుస్థాపన

**మొదటి పేజి తరువాయి :**మాట్లాడుతూ నియోజకవర్గాన్ని అన్ని విధాలా అభివృాఎద్ధి చేస్తున్నామని అన్నారు.డివిజన్ లో మౌలిక వసతులు అనేవి కాలనీలు, బస్తీల అభివృాఎద్ధికి సూచికను తెలియజేస్తాయని అన్నారు, ప్రజలకు నిత్యం అవసరమైన రోడ్లు, డ్రైనేజీ వ్యవస్థ, త్రాగునీరు, కరెంటు వంటి కనీస నిత్యావసర మౌలిక వసతులు ఏర్పాటుకు నిరంతరం కృాఎషి చేస్తున్నామని అన్నారు.శ్రీ సాయి నగర్ కాలనీ లో రూ.38.00 లక్షలు,డాక్టర్స్ రెడ్డీస్ కాలనీ లో రూ.44.80 లక్షలు ,3. హెచ్ఎంటి స్వర్ణపూరి కాలనీలో రూ.44 లక్షలతో అభివృాఎద్ధి పనులు ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో నాయకులు, కార్యకర్తలు, కాలనీ వాసులు, కాలనీల అసోసియేషన్ సభ్యులు,మహిళలు తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# స్థానిక ఎన్నికల్లో విజయమే లక్ష్యం

**మొదటి పేజి తరువాయి :** ఆదివారం నిర్వహించారు.ఈ సందర్భంగా రాజ్యసభ సభ్యుడు అనిల్ కుమార్ యాదవ్,టీపీసీసీ ప్రధాన కార్యదర్శి డాక్టర్ కోట నీలిమ మాట్లాడుతూ కార్యక్రమాన్ని క్షేత్ర స్థాయిలోకి తీసుకెళ్లాలన్నారు.కేంద్ర పార్టీ ఇచ్చిన పిలుపు మేరకు ప్రతి డివిజన్ లోనూ స్థానిక నాయకులు పాదయాత్ర చేపట్టాలన్నారు. జనవరి 26, 2026 వరకు నిరంతరాయంగా కొనసాగించాలని సూచించారు.నాయకత్వ లక్షణాలు పెంచుకోవడానికి ఇలాంటి కార్యక్రమాలు దోహదం చేస్తాయని పేర్కొన్నారు.భవిష్యత్తులో రాజకీయంగా ఎదగడానికి,రాజకీయ అవకాశాలను పొందడానికి పార్టీని నిబద్ధతతో బలపరచాలని..పార్టీ కల్పించిన అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కాంగ్రెస్ శ్రేణులకు తెలిపారు

## బీసీ పొలిటికల్ జేఏసీ రైతు విభాగం ఏర్పాటు

**మొదటి పేజి తరువాయి :**రైతుల వివరాలు సేకరించాలని, నాణ్యమైన విత్తనాలు మరియు ఎరువులు పంపిణీ చేయాలని కోరారు.రైతులు పండించిన పంటకు, తామే రేటు నిర్ణయించుకునే అవకాశం కల్పించాలని, అప్పుడే రైతులకు ఆర్థిక పరిపుష్టి ఏర్పడుతుందని అన్నారు.నూతన కన్వీనర్ పాండురంగ యాదవ్ మాట్లాడుతూ.. నా మీద నమ్మకంతో రాష్ట్ర కన్వీనరుగా నియమించిన రాచాల యుగంధర్ గౌడ్ కి ప్రత్యేక కృాఎతజ్ఞతలు తెలిపారు. త్వరలో రాష్ట్ర వ్యాప్తంగా కమిటీలు వేసి రైతుల పక్షాన పోరాటం చేస్తామని వెల్లడించారు.ఈ కార్యక్రమంలో బీసీ పొలిటికల్ జెఏసి నాయకులు గూడుషా, తిరుపతయ్య, శివన్న, నాగన్న, కుమ్మరి తిరుపతయ్య, వెంకటయ్య, రాజు, తిరుమలేశ్, శివ, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

# విఎస్‌టి వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో ఘనంగా ఇఫ్తార్ విందు




రాంనగర్, మేజర్ న్యూస్: వి ఎస్ టి వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో రంజాన్ పండుగను పురస్కరించుకుని అజామాబాదులోని వి ఎస్ టి వర్కర్స్ యూనియన్ కార్యాలయంలో ఆదివారం రాత్ర ఇఫ్తార్ విందు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి వి.ఎస్.టి వర్కర్స్ యూనియన్ అధ్యక్షుడు డాక్టర్ సంజీవరెడ్డి ముఖ్య అతిథిగా విచ్చేసి మాట్లాడుతూ ఇఫ్తార్ విందు మత సామరస్యానికి ప్రతీక అని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాల ఐ.ఎన్.టి.యు.సి ప్రధాన కార్యదర్శి ఆర్.డి.చంద్రశేఖర్. వి.ఎస్.టి వర్కర్స్ యూనియన్ నాయకులు కె.రాజు,ఎల్.డి. పాల్,జి. నాగేశ్,ఎ.ఆర్.శ్రీనివాస్.ప్రభాకర్, కృాఎష్ణా రెడ్డి, కార్మికులు , ఇస్మాయిల్,వాసీప్, సలీం,సమద్.వి.ఎస్.టి అధికారులు శివ కుమార్, డాక్టర్ విక్రమ్ సింగ్, డాక్టర్ ఆనంద్ రావు,శ్యామల పెద్ద సంఖ్యలో కార్మికులు పాల్గొన్నారు.



# మా భూమి ఆధ్వర్యంలో వాసవి శ్రీ నిలయంలో అమర వీరుల సంస్మరణ సభ

**• తలసేమియా బాధితుల కోసం రక్త దాన శిబిరం • అవినీతి, అక్రమాల నియంత్రణకు యువత మరో పోరాటానికి సిద్ధం కావాలి • మేధావుల మౌనం సమాజానికి తీవ్ర నష్టం • యువత ఆలోచనల్లో మార్పు రావాలి - ప్రశ్నించే తత్వాన్ని అలవర్చుకోవాలి • కుళ్ళి పోతున్న వ్యవస్థను కూకటి వేళ్లతో పెకిలించాలి • నటి, యాంకర్ ఉదయభాను, సినీ నటుడు, మా మూవీ ఆర్టిస్ట్స్ అసోసియేషన్ అధ్యక్షుడు డా. మాదాల రవి**



వనస్థలిపురం,మేజర్‌న్యూస్ః రవి అస్తమించని బ్రిటీష్ సామ్రాజ్యాన్ని గడ గడ లాడించి, డిల్లీ నగర పుర వీదుల్లో ఎర్ర కాగితాలను వెదజల్లుతూ ఇంక్విలాబ్ వర్ధిల్లాలి అనే నినాదాలతో దిక్కులు పిక్కటిల్లేలా గర్జిస్తూ దేశ స్వాతంత్ర్యం కోసం పార్లమెంట్‌లో పొంగ బాంబులను విసిరి తన 21 ఏళ్ల వయస్సులోనే చిరునవ్వుతో ఉరికొయ్యలపై ఉయ్యాల లూగిన విప్లవ యువ కిశోరాలు షహీద్ భగత్‌సింగ్, రాజ్‌గురు, సుఖ్‌దేవ్ లని, వారి స్ఫూర్తి పోరాట చైతన్యాన్ని నేటి యువత ఆదర్శంగా తీసుకోవాల్సిన అవసరం ఉందని సినీ నటి, యంకర్ ఉదయభాను, ప్రముఖ నటుడు, డైరెక్టర్, మూవీ ఆర్టిస్ట్స్ అసోసియేషన్ ఉపాధ్యక్షులు మాదాల రవి పిలుపునిచ్చారు. విప్లవ యువ కిశోరాలు షహీద్ భగత్ సింగ్, రాజ్‌గురు, సుఖ్‌దేవ్‌ల 94 వర్ధంతి సందర్భంగా సాహితీ సాంస్కృతిక చైతన్య వేదిక మా భూమి వారి ఆధ్వర్యంలో వనస్థలిపురం డివిజన్ పరిధిలోని చింతల్‌కుంట వాసవి శ్రీ నిలయంలో మా భూమి వారి ఆధ్వర్యంలో తలసేమియా వ్యాధి గ్రస్తుల కోసం రక్తదాన శిబిరం, అమర వీరుల సంస్మరణ సభ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా సిటీ సివిల్ జడ్జి మురళీమోహన్, నటి, యంకార్ ఉదయభాను, సినీ నటుడు, మూవీ ఆర్టిస్ట్సు అసోసియేషన్ ఉపాధ్యక్షులు డా. మాదాల రవి, సిఐడి ఎసిపి ఏ. మాధవి లత హాజరయ్యారు. ఈ సదర్భంగా వారు మాట్లాడుతూ భగత్‌సింగ్ ఒక శక్తి అని 21 ఏళ్ల వయస్సులోనే దేశం కోసం ప్రాణాలర్పించిన మహనీయుడన్నారు. ప్రస్తుత సమాజంలో అవినీతి, అక్రమాలతో కుళ్లి పోతున్న ఈ వ్యవస్థను కూకటివేళ్లతో పెకిలించేందుకు యువత భగత్ సింగ్ స్ఫూర్తితో పోరాడాలన్నారు. ప్రజాధనాన్ని దుర్వినియోగం చేస్తు దోచుకుంటున్న అవినీతి నేతలపై మరో స్వాతంత్ర్య ఉద్యమంలా పోరాటానికి సిద్ధం కావాలన్నారు. అసెంబ్లీ, పార్లమెంట్ ల సాక్షిగా నేతలు ఒకరిపై ఒకరు ఆస్తులు, అక్రమాలను బహిర్గతం చేసుకుంటున్నారు కానీ వారిపై చర్యలు తీసుకోరని, మేధావుల మౌనం సమాజానికి తీవ్ర నష్టం అని, యువత ఆలోచనలలో మార్పు వచ్చి ప్రశ్నించే తత్వాన్ని అలవర్చుకోవాలన్నారు. మహిళలు, చిన్నారులపై చోటు చేసుకుంటున్న ఘటనలు సభ్య సమాజాన్ని తలదించుకునేలా ఉంటున్నాయని వారు వాపోయారు. తల్లిదండ్రులు పిల్లలకు చదువుతో పాటు సామాజిక అంశాలు సమాజం పట్ల అవగాహన పెంచాలని సూచించారు. ఈ సందర్భంగా నిర్వహించిన ఉచిత వైద్య శిబిరంలో సుమారు వంద మంది పాల్గొని తలసేమియా బాధిత చిన్నారుల కోసం రక్తదానం చేశారు. ఈ కార్యక్రమంలో వనస్థలిపురం సి.ఐ సిహెచ్. శ్రీనివాస్‌రావు, మా భూమి ప్రతినిధులు నరసింహ ప్రసాద్, ఉదయ్ శంకర్, నాగిరెడ్డి, కేశవరావు, పద్మలతమూర్తి, శరణ్య తదితరులు పాల్గొన్నారు.



IN THE COURT OF THE HON'BLE II ADDITIONAL JUNIOR CIVIL JUDGE, - CUM - VI ADDL. JUDICIAL MAGISTRATE, MEDCHAL-MALKAJGIRI, AT : L.B.NAGAR
O.S.No: 1012 OF 2024
Between:
**Smt. Petepu Venkata Surya Ghanamba and 2 others**
.....Plaintiff's
**AND**
**1. The Tahsildar,** Uppal Mandal, Medchal Malkajgiri District.
**2. All Concerned**
....Defendants
To,
**All Concerned**
That the above named plaintiffs have filed a suit for declaration for declaring them as legal heirs of Late P.V.V. Satyanarayana who died intestate on 21-05-2024, being their legal heirs and the said suit is posted for appearance on **16-04-2025 at 10.30 a.m.** If any person/persons have any objections or interest in the subject matter are hereby directed to appear before the said Honourable court on the said date and time either by person or through counsel failing which the matter will be decided in your absence as per law.
**(BY THE ORDER OF THE COURT)**
**J. Vamshi Krishna,**
Advocates,
# 10-283/1/9/9, Vasanthapuri Colony, Malkajgiri, Telangana-47
Ph: 9966322376

## నాలుగు పవర్ బోర్‌ల నిర్మాణానికి ఎంపి రాజేందర్ నిధులు కేటాయింపు : కార్పొరేటర్ శ్రవణ్



మల్కాజిగిరి, మేజర్ న్యూస్: మల్కాజిగిరి డివిజన్ పరిధిలో నాలుగు నూతన పవర్ బోర్ ల నిర్మాణానికి ఎంపి ఈటల రాజేందర్ నిధులు కేటాయించారని స్థానిక కార్పొరేటర్ శ్రవణ్ చెప్పారు. ఆదివారం ఆయన మల్కాజిగిరి నుంచి బీజేపీ నాయకులు, స్థానికులతో వెళ్ళి ఎంపి ఈటల రాజేందర్ ని కలిశారు. ఇటీవల పలు ప్రాంతాల్లో బోర్లు ఎండి పోవడంతో నీటి సమస్యను కార్పొరే టర్ శ్రవణ్ ఎంపీ దృష్టికి తీసుకుని వెళ్ళారు. రావడం జరిగింది. దీనికి ఎంపి ఈటల రాజేందర్ స్పందించి వారి నిధుల నుండి నాలుగు బోర్లు వేయమని ప్రతిపాదన కాపీని కలెక్టర్ కార్యాలయానికి పంపారని తెలిపారు. ఈ సందర్భంగా ఈటల రాజేందర్ కు, కార్పొరేటర్ శ్రవణ్ కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా అధికార ప్రతినిధి సునీల్ యాదవ్, రాంలీల ఇందిర, ఆటలక్క, వైష్ణవి, సుభాషిణి, ప్రేమ్ ముదిరాజ్ తదితరులు పాల్గొన్నారు.

# కరాటే విద్యార్థులకు బెల్టుల ప్రధానోత్సవం

హిమాయత్ నగర్, మేజర్ న్యూస్ : జి.వి.ఆర్ కరాటే అకాడమీ ఆధ్వర్యంలో ఆదివారం ఉదయం నారాయణగూడ లోని జివిఆర్ కరాటే అకాడమీ లో జరిగిన కలర్ బెల్ట్ గ్రేడింగ్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో 40 మంది విద్యార్థులు పాల్గొన్నారు. ఉత్తీర్ణులైన విద్యార్థులకు హిమాయత్ నగర్ కార్పొరేటర్ మహాలక్ష్మి రామన్న గౌడ్ బెల్టులు, సర్టిఫికెట్ల ప్రధానం చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ స్వీయ రక్షణకు కరాటేను మించిన విద్య లేదని అన్నారు. దీని ద్వారా విద్యార్థులలో ఆత్మస్థైర్యం పెరుగుతుందని చెప్పారు.కరాటె విద్య వయసుతో నిమిత్తం లేదని అన్ని వయసుల వారికి వర్తిస్తుందని, విద్యార్థులకు యువతి,యువకులకు ఎంతో అవసరమని తెలిపారు.ఆరోగ్యమే మహాభాగ్యం అని యువత శక్తివంతులైన అప్పుడు దేశం ప్రతిష్ట పెరుగుతుందని చెప్పారు. కరాటే నేర్చుకోవడం వల్ల ఆత్మ విశ్వాసం తోపాటు మనోధైర్యం , మరియు మానసిక ఉల్లాసాన్ని పొందవచ్చని అన్నారు. నేటి



విద్యార్థులే రేపటి పౌరులుగా చెప్పారు.. ఈ కార్యక్రమంలో జీ.వి.ఆర్. కరాటే అకాడమీ డైరెక్టర్ డాక్టర్ జి ఎస్ గోపాల్ రెడ్డి మరియు బ్లాక్ బెల్ట్ లు కరీం,అమృాఎత రెడ్డి , గణ సంతోషిణి రెడ్డి, రంజిత్ సింగ్ , రాజు, శాన్వి ,విద్యార్థుల తల్లిదండ్రులు,తదితరులు పాల్గొన్నారు

IN THE COURT OF HON'BLE XXIST JENIOR CIVIL JUDGE CITY CIVIL COURT AT : HYDERABAD
O.S. NO. 1000 OF 2025
Between:
Vishal Agarwal and others
...Plaintiffs
And
The Tehsildar, Shaikpet Mandal and ors. ...Defendants

To:-
1. The Tehsildar, Shaikpet Mandal Hyderabad, Telangana.
2. All Concerned ...Defendants
SUIT FOR DECLARATION OF LEAL HEIRS PLAINT PRESENTED UNDER SECTION 26, ORDER VII RULE 1 OF CODE OF CIVIL PROCEDURE, 1908.
Please take notice that Plaintiff filed above application in O.S.No. 1000/2025 PLAINT FILED UNDER SECTION 26 ORDER VII RULE 1 OF THE C.P.C. You are hereby required to appear in person, or by a Pleader before the HON'BLE XXIst JUNIOR CIVIL JUDGE CITY CIVIL COURT,AT HYDERABAD, on the9thday of APRIL, 2025 without fail, otherwise the matter will be decided in your absence.
Dated, this 11th March, 2025
(By Order of the Court)
ANAND KUMAR TIWARI Advocate.
Counsel for Plaintiff
H.No.8-2-402/A/1/2, Road No.5, Banjara Hills, Hyderabad-500 034.
Ph:-9394212909

IN THE COURT OF THE HON'BLE III ADDITIONAL JUNIOR CIVIL JUDGE AT: KUSHAIGUDA
O.S.NO. 196 OF 2025
Between:
1. Mallampalli Naga Sundara Rajamma W/o. late Mallampalli Siva Prasad @ Mallampalli Siva Prasada Rao aged about 76 years, Occ: Senior Citizen R/o. H.No.1-31-53/2, Satyasai Enclave, Street No. 8, Manovikas Nagar, Kanojiguda, Secunderabad - 500009. 2. Mallampalli Phaneendra, S/o. late Mallampalli Siva Prasad @ Mallampalli Siva Prasada Rao aged about 43 years, Occ: Private Employee R/o. H.No.1-31-53/2, Satyasai Enclave, Street No.8, Manovikas Nagar, Kanojiguda, Secunderabad-500009.
Presently R/o. # 2228, Champions Corner, Leander, TX.78641, U.S.A. 3. Parvathi Mallampalli (Kasturi ) W/o. Sai Kameswara Pavan D/o. late Mallampalli Siva Prasad @ Mallampalli Siva Prasada Rao aged about 41 years, Housewife, Near BHEL Township, Ramachandrapuram, Sangareddy District.
Presently R/o.15987, NE 119th CT, Redmond, WA, 98052, U.S.A ...PLAINTIFFS
AND
The Tahsildar, Alwal Mandal, Medchal-Malkajgiri District.
2. All Concerned ...DEFENDANTS
To,
All Concerned,
Please take notice that the Plaintiffs have filed the above suit for Declaration of legal heirs to declare the Plaintiffs are the only legal heirs of the late Mallampalli Siva Prasad @ Mallampalli Siva Prasada Rao S/o. late Mallampalli Mallikarjuna Rao for the purpose of legal status. The matter is posted for any claims/objections from any person or persons. Hence, if any person or persons having any objections or claims they may appear before this Hon'ble Court on 21/04/2025 at 10.30 a.m. either in person or through an advocate with all relevant documents, failing which the matter will be decided on merits in ex parte basing on the documents available on record. Hence this notice.
// BY ORDER OF THE COURT//
M/s. Sivalenka Associates,
Rep. by Sivalenka Ramachandra Prasad
N.Kumara Swamy, Advocates, Godavari Gardens, Plot No.2, Generals Road, J.J.Nagar Colony Post, Yapral, Medchal-Malkajgiri District-500 087. Mobile No.9849518489

# ధర్మరక్షణకే బజరంగ్‌దళ్ లక్ష్యం : విహెచ్‌పి



సోమాజిగూడ/మేజర్ న్యూస్: హిందూ ధర్మ పరిరక్షణ కోసమే బజరంగ్దళ్ ఆవిర్భవించిందని విశ్వహిందూ పరిషత్ రాష్ట్ర ప్రచార ప్రసార ప్రముఖ్ పగుడాకుల బాలస్వామి, రాష్ట్ర ఉపాధ్యక్షులు డాక్టర్ రామ్ సింగ్ అన్నారు. భారతీయ వైభవాన్ని ప్రపంచ దేశాలకు చాటేందుకు బజరంగ్దళ్ నిరంతరం సంఘర్షణ చేస్తోందని వివరించారు. ప్రతి బజరంగ్దళ్ కార్యకర్త తన మన ధన పూర్వకంగా ధర్మకార్యంలో పాలుపంచుకోవాలని సూచించారు. ఆదివారం సంగారెడ్డి జిల్లా కేంద్రంలోని వైకుంఠ పురం శ్రీ వేంకటేశ్వర స్వామి మందిరంలో బజరంగ్దళ్ భారీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా దాదాపు 600 మంది కార్యకర్తలు త్రిశూల్ దీక్ష పొందారు. అనంతరం నాయకులు మాట్లాడుతూ.. ధర్మకార్యంలో ఎంతటి త్యాగానికైనా సిద్ధంగా ఉండాలన్నారు. హిందూ అమ్మాయిలను చెర బట్టి, మతమార్పిడి చేసే దుర్మార్గుల విషయంలో కఠినంగా ఉండాలన్నారు. మాయమాటలు చెప్పి మతమార్పిడికి పాల్పడే దుండగులకు తగిన బుద్ధి చెప్పే విషయంలో ముందుండాలని సూచించారు. దేవాలయాల భూములు కబ్జాకు గురవుతున్నాయని, దేవాలయాల విషయంలో పాలకుల వివక్షను ప్రదర్శిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. అలాంటి స్వార్థపూరిత పాలకుల కుట్రలను ఎండగట్టాలన్నారు. ముక్కోటి దేవతలకు నిలయమైన గోవులను రక్షించి ధర్మాన్ని నిలబెట్టాలన్నారు. ప్రతి గ్రామానికి ఒక ఆంజనేయ స్వామి మందిరం ఏ విధంగా ఉంటుందో .. అదేవిధంగా ప్రతి గ్రామానికి బజరంగ్దళ్ కార్యకర్త అవసరం కూడా ఉందన్నారు.

మత్తు పదార్థాలకు దూరంగా ఉంటూ.. క్రమశిక్షణ, పట్టుదలతో జీవితంలో రాణించాలని విశ్వహిందూ పరిషత్ నాయకులు సూచించారు. ఉద్యోగం, వ్యాపారం, చదువు, సంస్కారం అన్ని విషయాలలో బజరంగ్దళ్ కార్యకర్త సమాజానికి ఆదర్శంగా ఉండాలని పిలుపునిచ్చారు. పేద, ధనిక, నిమ్న ,అగ్ర వర్ణాల భేదం లేకుండా హిందువులంతా సంఘటితమై నిలబడాలని పేర్కొన్నారు. అందుకు బజరంగ్దళ్ కార్యకర్త మూల స్తంభం అన్నారు. సమాజంలో పెరిగిపోతున్న డ్రగ్స్ కల్చర్, లోన్ యాప్స్ ద్వారా అత్యధికంగా హిందువులే నష్టపోతున్నారని.. ఈ విషయంపై హిందూ యువత జాగ్రత్తగా మసులుకోవాలని సూచించారు. కుటుంబ విలువలు పాటిస్తూ.. సమాజాన్ని సన్మార్గంలో నడిపించాలన్నారు. విధర్మీయుల దాడిని ఎదుర్కొనేందుకు త్రిశూల్ దీక్ష ఉపయోగప డుతుందని చెప్పారు. ధర్మరక్షణ విషయంలో చత్రపతి శివాజీ, చత్రపతి శంభాజీ మహారాజుల వీర పోరాటం.. బలిదానం ప్రతి హిందూ యువకిశోరాలు ఆదర్శంగా తీసుకోవాలని చెప్పారు. రాబోవు రోజుల్లో హిందువుల మధ్య ఐక్యత రాగం పెంచి, ధర్మాన్ని నిలబెట్టేందుకు కార్యకర్తలు కంకణం కట్టుకోవాలని సూచించారు. అంతకుముందు అయోధ్య రాముడు, ఆంజనేయస్వామి, భరతమాత చిత్రపటాలకు ప్రత్యేక పూజ కార్యక్రమం నిర్వహించారు. త్రిశూల్ దీక్ష తీసుకున్న యువకిశోరాలపై వేద పండితులు ప్రత్యేకంగా కురిపించిన పూలవర్షం ఆకర్షణగా నిలిచింది. కార్యకర్తలు జైశ్రీరామ్ నినాదాలతో సభ ప్రాంగణాన్ని మార్మోగించారు. మహిళలు పెద్దలు భారీ సంఖ్యలో హాజరై హిందూ సంఘటన కార్యక్రమంలో పాలుపంచుకోవడం విశేషం. విశ్వహిందూ పరిషత్ ధర్మ ప్రసార్ రాష్ట్ర సహ ప్రముఖ్ మధురనేని సుభాష్ చందర్ త్రిశూల్ దీక్ష అవసరం ,దాని గొప్పదనం గురించి వివరించారు. ప్రతి కార్యకర్త నిష్టతో ధర్మం కోసం పనిచేయాలన్నారు. కార్యక్రమంలో బజరంగ్దళ్ రాష్ట్ర ప్రశిక్షణ ప్రముక్ ముఖేష్, శ్రీధర్ గౌడ్, బజరంగ్దళ్ సంగారెడ్డి జిల్లా కన్వీనర్ ఇతర నాయకులు పాల్గొన్నారు.

# మత సామరస్యానికి ప్రతీకలు ఇఫ్తార్ విందులు

## స్ఫూర్తి సేవా సమితి అధ్యక్షులు కొలిశెట్టి సంజయ్‌కుమార్



వనస్థలిపురం,మేజర్‌న్యూస్‌ఃనెల రోజుల పాటు ఉపవాసం దీక్షలు పాటించి భగవంతుడికి ప్రత్యేక ప్రార్ధనలు నిర్వహించే పవిత్ర రంజాన్ మాసంలో నిర్వహించే ఇఫ్తార్ విందులు మత సామరస్యానికి ప్రతీకలు అని స్ఫూర్తి సేవా సమితి అధ్యక్షులు కొలిశెట్టి సంజయ్‌కుమార్ పేర్కొన్నారు. హిందూ ముస్లింలు ఐక్యమత్యంతో ఉంటు శాంతి సమాజ స్థాపనలో భాగస్వాములు కావాలంటు సమాజానికి మంచి ఇఫ్తార్ విందులు మంచి సందేశాన్ని అందిస్తాయన్నారు. ప్రముఖ న్యాయవాది ముదబిర్ అలీ ఖాన్ ఆధ్వర్యంలో శనివారం రాత్రి వనస్థలిపురం గురుద్వార్ రోడ్డులో ఇఫ్తార్ విందు కార్యక్రమం జరిగింది. ఈ ఇఫ్తార్ విందు కార్యక్రమంలో స్ఫూర్తి సేవా సమితి అధ్యక్షులు కొలిశెట్టి సంజయ్‌కుమార్ పాల్గొని ముదబిర్ అలీ ఖాన్ ఆధ్వర్యంలో గత 12 సంవత్సరాలుగా ఇఫ్తార్ విందు వేడుకలు నిర్వహించడం అభినందనీయమన్నారు. రంజాన్ మాస పవిత్రత, ఉపవాసదీక్ష ప్రాముఖ్యత, మత సామరస్యంపై సంజయ్‌కుమార్ తన అభిప్రాయాలను వ్యక్తం చేశారు.

## సామాజిక కార్యకర్త గద్దె విజయ్‌నేత నేతృత్వంలో

# గాయత్రినగర్ బ్యాంక్ కాలనీలో చలి వేంద్రం ప్రారంభం

## విజయ్‌నేత సేవలను కొనియాడిన వక్తలు



వనస్థలిపురం,మేజర్‌న్యూస్‌ఃసామాజిక కార్యకర్త, బిఎన్‌రెడ్డినగర్ డివిజన్ తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు గద్దె విజయ్‌నేత ఆధ్వర్యంలో బిఎన్‌రెడ్డినగర్ డివిజన్ పరిధిలోని గాయత్రినగర్ బ్యాంక్ కాలనీలోని సాయిబాబా టెంపుల్ ఆవరణలో చలివేంద్రాన్ని ఏర్పాటు చేశారు. గత 18 సంవత్సరాలుగా అనేక సామాజిక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్న గద్దె విజయ్‌నేత ఆదివారం మజ్జిగ పంపిణీతో చలివేంద్రాన్ని ప్రారంభించి సమాజ హితం కోరుతు గత 18 సంవత్సరాలుగా హెల్త్ క్యాంపులు, పర్యావరణ పరిరక్షనకు అవగాహన కార్యక్రమాలు, కోవిడ్ సమయంలో హెల్త్ కిట్స్ పంపిణీ, పేదలకు సరుకుల అందజేత లాంటి కార్యక్రమాలు నిర్వహించడం జరిగిందని గుర్తు చేశారు. చలివేంద్రం ప్రారంభోత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా కృష్ణవేణి, పర్యావరణ ప్రేమికుడు భావన శ్రీనివాస్, మనోహర్, శేఖర్, సత్యనారాయణ, శ్రీకాంత్‌రెడ్డి, కాలనీ పెద్దలు హాజరై వేసవిలో చలివేంద్రాల ప్రాముఖ్యతను వివరించారు. సామాజిక సేవకులు, స్వచ్ఛంద సంస్థలు ఏర్పాటు చేసే చలివేంద్రాల ద్వారా పాదచారులు, కాలనీల వాసులకు ఎంతో మేలు జరుగుతుందన్నారు. సామాజిక సేవకులు గద్దె విజయ్‌నేత సేవా కార్యక్రమాలను గుర్తు చేస్తు ఆయన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో వెంకటేశ్వర్‌రావు, సుబ్బారావు, సంతోష్, మల్లేష్, రాజు, శేఖర్, అనిల్, శ్రీరాములు, ఉదయ్, ఇమ్రాన్, ఈశ్వర్‌నేత తదితరులు పాల్గొన్నారు.

# ఉగాది సంబరాలు




ముషీరాబాద్ / రవీంద్ర భారతి మేజర్ న్యూస్ :విజయ మాధవి సేవా సంస్థ ఆధ్వర్యంలో బిర్లా ప్లానిటోరియం భాస్కర్ ఆడిటోరియం లో ఉగాది సంబరాలు/ మహిళా దినోత్సవం నిర్వహించారు.20 మంది నాట్య గురువులు పాల్గొన్నారు.వీరి శిష్యులు చేసిన సంప్రదాయ నాట్యం శాలు విశేషంగా అలరించాయి నాట్య కళా మయూరి ఆర్.ప్రసన్నా రాణి అనుప్రసాద్ శాంతి పవార్ డాక్టర్ కే. స్వప్న డాక్టర్ కే.శశి శ్రీ అతిధులుగా హాజరయ్యారు.ఈ వేడుకను సంస్థ వ్యవస్థాపకరాలు విజయ మాధవి కిషోర్/ విధి సాయిజా నిర్వహించారు.

## ఆలయ ఆర్చ్‌ను ప్రారంభించిన ఎమ్మెల్యే దేవి రెడ్డి సుధీర్ రెడ్డి



కర్మన్ ఘాట్, మేజర్ న్యూస్ :చంపాపేట డివిజన్ పరిధిలోని కర్మన్ ఘాట్ ఓల్డ్ విలేజ్ లో నూతనంగా నిర్మించిన శ్రీ భవాని సమేత నాగలింగేశ్వర స్వామి ఆర్చ్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో ఎల్.బి.నగర్ శాసనసభ్యులు దేవిరెడ్డి సుధీర్ రెడ్డి పాల్గొని ప్రారంభించారు.అనంతరం ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్నారు. కార్యక్రమంలో సదానంద రెడ్డి. కృాఎష్ణమాచారి.డివిజన్ అధ్యక్షులు ముడువు రాజిరెడ్డి , చేగోని మల్లేష్ గౌడ్, వసంత్ కుమార్, జగదీష్ గౌడ్ ,టవర్ శీను,శివ గౌడ్,చందు యాదవ్, యాదగిరి, నరేష్ ,రాజా ,మధు, ఉమామహేశ్వర్, రోజా రెడ్డి, వసంత, రమాదేవి,కుమార్, విజయ్ తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ సీతా రాముల కళ్యాణానికి రండి

## కార్పోరేటర్ మొద్దు లచ్చిరెడ్డికి ఆహ్వాన పత్రిక అందజేసిన ఆఫీసర్స్ కాలనీ ప్రతినిధులు




వనస్థలిపురం,మేజర్‌న్యూస్‌ఃబిఎన్‌రెడ్డినగర్ డివిజన్ పరిధిలోని ఆఫీసర్స్ కాలనీలో ఏప్రిల్ 4వ తేదీన ఆదివారం రోజున ఆఫీసర్స్‌ఆలనీ పార్కులో నిర్వహించనున్న శ్రీ సీతా రాముల కళ్యాణ మహోత్సవానికి హాజరు కావాలని కాలనీ ప్రతినిధులు కార్పోరేటర్ మొద్దు లచ్చిరెడ్డి ని కోరారు. ఈ మేరకు ఆదివారం కార్పోరేటర్‌ను కలిసి ఆహ్వాన పత్రికను అందజేశారు. ఈ కార్యక్రమంలో కాలనీ అధ్యక్షులు బాలాజీ, ప్రధాన కార్యదర్శి మహేష్‌గుప్తా, ట్రెజరర్ రఘుపతిరెడ్డి, వెంకట్, రామ్మోహన్, నాయుడు, శ్యామ్‌లాల్, వీరస్వామి, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా భగత్ సింగ్ 94వ వర్ధంతి




కాప్రా :(మేజర్ న్యూస్) : నేటి యువతరం భగత్ సింగ్ ఆశయా సాధనకు కృాఎషి చెయ్యాల్సిన అవసరం ఎంతైనా ఉందని మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా సిపిఎం పార్టీ కమిటి సభ్యులు అభిప్రాయపడ్డారు.ఆదివారం కమలానగర్ నుండి ఈసీఐఎల్ ఎక్స్ రోడ్స్ వరకు భగత్ సింగ్ అమరహే అంటూ నినాదాలు చేస్తూ ర్యాలీ నిర్వహించారు.అనంతరం సిపిఎం జిల్లా కార్యదర్శి పి సత్యం మాట్లాడుతూ భగత్ సింగ్ దేశం కోసం పోరాడుతూ తన ప్రాణాలు విడిచిన గొప్ప వీరుడని అన్నారు.ఈ దేశం లౌకిక దేశంగా ఉండాలని కోరుకున్నాడని నాయకుడిని,మతం చాలా ప్రమాదకరమైందని కార్మికుల ఐక్యంగా ఉండి పోరాడాలని పిలువు నిచ్చారని అన్నారు. పరాయి పీడనే కాదు సొంత దేశ పీడకుల విముక్తి కూడా జరగాలని కోరుకున్నాడని గుర్తు చేశారు. భగత్ సింగ్ సంపూర్ణ స్వాతంత్రం కావాలని కోరుకున్నాడని, స్వాతంత్రము వచ్చి 8 దశాబ్దాలు అవుతున్న అసమానతలు ఎక్కడ తొలిగిపోలేదని వివరించారు. భగత్ సింగ్ సమూల మార్పు వాదని ఆయన ఆశయాల సాధనకు దేశాన్ని కొత్త ఆలోచనలోకి నెట్టడాన్ని తన ప్రాణాన్ని ఆయుధంగా ఉపయోగించారని అన్నారు. ఆయన ఆలోచనలు పరిపక్వత కోసం తీవ్రంగా అధ్యయనం చేసేవాడని, తాను పొందిన చైతన్యాన్ని మార్పునకు కృాఎషి చేశాడని, భగత్ సింగ్ తాను చనిపోతాడని ఉరికి భయపడకుండా ఉరికంబాన్ని ముద్దాడుతూ నవ్వుతూ చనిపోయారన్నారు.నేటి యువతరం, సమాజం ఆయన ఆశయాలతో ముందుకు వెళ్లాలని పిలుపునిచ్చారు

# 'నీటిని వృధాచేయరాదు'-గోపరాజు రవి



ముషీరాబాద్,మేజర్న్యూస్ ః నీటిని పొదుపు చేయాలని గోపరాజు రవి కుమార్ (తెలుగు రాజ్యం కల్చరల్ ఫౌండేషన్, వ్యవస్థాపకులు)ఓ పత్రికాప్రకటనలో కోరారు.వేసవిరావడంతో నీటి వాడ కం నగర ప్రజలకు ఎక్కువగా ఉంటుందని కానీ డిమాండ్‌కు తగ్గట్లుగా నీటిసరఫరా చేయడం సాధ్యంకాదనేది నిజమని అన్నారు. మంచినీటిని అందించే చెరువులు ఈ వేసవిలో ఎండి పోతుండటం వల్ల నీటిలభ్యత తక్కువగా ఉంటుందన్నారు. అపార్ట్‌మెంట్స్ ఉన్నవారు నీటిని ఎక్కువగా పొదుపు చేయాలని ,పక్కవారికి కూడా నీటిని అందివ్వాలనే కనీసధర్మాన్ని పాటించాలని కోరారు. మోటార్లు పెట్టి పక్కవారికి నీటిని ఆపడం తగదని అన్నారు. నీటిని నగర ప్రజలు వృధాచేయరాదని ఆయన సూచించారు. నీటిని అవసరానికి మించి దుర్వినియోగం చేయరాదన్నారు. నీటిని అక్రమంగా నిల్వచేసి వ్యాపారం చేస్తున్నవారిపై ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని, దుబారా చేసేవారిపై చర్యలు తీసుకోవాలని గోపరాజు రవి కోరారు.

# హెచ్ఎంఏటి భవనంలో ఘనంగా మహిళా దినోత్సవ వేడుకలు

**● డాక్టర్ ఐఎస్ మూర్తి స్మారక ఉపన్యాసం నిర్వహణ ● పలువురు మహిళా హెూమియోపతి వైద్యులకు సత్కారం**






హిమాయత్ నగర్, మేజర్ న్యూస్ : హోమియోపతి మెడికల్ అసోసియేషన్ ఆఫ్ తెలంగాణ ( హెచ్ఎమ్ఏటి) మరియు హమారా హోమియో గ్రూప్ ల సంయుక్త ఆధ్వర్యంలో డాక్టర్ ఐ ఎస్ మూర్తి స్మారక ఉపన్యాసాన్ని నిర్వహించారు. ఆదివారం హిమాయత్ నగర్ లోని హెచ్ఎమ్ఏటి భవనంలో జరిగిన స్మారక ఉపన్యాసం అనంతరం మహిళా దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా తెలంగాణకు చెందిన పలువురు మహిళా హోమియోపతి వైద్యులను ఘనంగా సన్మానించారు. హెచ్ఎమ్ఏటి అధ్యక్షుడు డాక్టర్ కే గోపాలకృాఎష్ణ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమాల్లో మొదటగా ముఖ్య అతిథులు ఇతర సభ్యులతో కలిసి జ్యోతి ప్రజ్వలన చేశారు. అనంతరం ఆయన స్మారక ఉపన్యాసం చేస్తూ .. అతిథులను వేదిక మీదికి ఆహ్వానించారు. ఈ సందర్భంగా డాక్టర్ ఐ ఎస్ మూర్తి హోమియోపతి వైద్యంలో చేసిన విశేష కృాఎషిని కొనియాడారు. అనంతరం ప్రధాన కార్యదర్శి డాక్టర్ జి దుర్గాప్రసాదరావు మాట్లాడుతూ.. తమ సంస్థ చేపడుతున్న ఉచిత వైద్య సేవలతో పాటు , మహిళా దినోత్సవ ప్రాముఖ్యతను వివరించారు. స్మారక ప్రసంగంలో భాగంగా డాక్టర్ భాస్కర్ పెండెం ప్యాంక్రియాటైటిస్, నావిగేటింగ్ హోమియోపతి ప్రిస్క్రిప్షన్ అంశంపై సుదీర్ఘంగా ప్రసంగించారు. అనంతరం సెంట్రల్ కౌన్సిల్ ఫర్ రీసెర్చ్ ఇన్ హోమియోపతి నుండి ఎస్ టి ఎస్ హెచ్ ఫెలోషిప్ సాధించిన ఇరువురు డాక్టర్లు, డాక్టర్ విశాల్వత్ పూజిత రాజ్ మరియు డాక్టర్ అముక్త వారి రీసెర్చ్ థీసిస్ పై వివులంగా ప్రసంగించారు. అనంతరం ముఖ్యఅతిథి, ఆదిద్వని ఫౌండేషన్ అనుబంధ సభ్యులు, పాలమూరు యూనివర్సిటీ రిటైర్డ్ ఆంగ్ల ప్రొఫెసర్ డాక్టర్ గూడూరు మనోజ.. మహిళా దినోత్సవం పై ప్రసంగించారు. సమాజంలో మహిళ పాత్ర ముఖ్యమన్నారు. మహిళా డాక్టర్లుగా కుటుంబంతో పాటు సమాజ శ్రేయస్సులో వారి కృాఎషి అద్వితీయమని కొనియాడారు. ఈ సందర్భంగా దాదావు 40 మందికి పైగా మహిళా వైద్యులను సత్కరించి, జ్ఞాపికలను అందజేశారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ వేణుగోపాల్ గౌరీ ,డాక్టర్ అన్నపూర్ణ, డాక్టర్ గౌతమ్ రాళ్ల బండి ,డాక్టర్ సాయి శృాఎతి ,డాక్టర్ హర్షిత వురే, డాక్టర్ చాముండేశ్వరి, డాక్టర్ ఈ శశాంక్, కార్యక్రమ స్పాన్సర్లు డాక్టర్ ఐ హేమ ప్రభ, ఇతర సీనియర్ ప్రాక్టీషనర్లు, విద్యార్థులు తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు

# వీరుల త్యాగఫలమే భారత స్వాతంత్ర్యం



అమీర్ పేట,మేజర్ న్యూస్:ఎందరో వీరుల త్యాగఫలమే భారత స్వాతంత్ర్యం అని తెలంగాణ రాష్ట్ర మైనారిటీస్ కమిషన్ మాజీ సభ్యుడు సర్దార్ సురేందర్ సింగ్, బల్కంపేట ఎల్లమ్మ దేవస్థానం మాజీ ధర్మకర్త సరాఫ్ సంతోష్ కుమార్ పటేల్ అన్నారు. స్వాతంత్ర్య సమరయోధుడు భగత్ సింగ్ 94వ వర్ధంతి సందర్భంగా ఆదివారం ఆయనకు ఘన నివాళులు అర్పించారు. అమీర్ పేటలోని భగత్ సింగ్ విగ్రహానికి పూలను అర్పించి శ్రద్ధాంజలి ఘటించారు. అనంతరం దేశానికి స్వేచ్ఛ లభించాలని చేసిన త్యాగాలను స్మరించుకున్నారు.

# హ్యాపీ బర్త్..



హయత్ నగర్, మేజర్ న్యూస్: తెలంగాణ ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్ టీపీసీసీ ఎస్సీ సెల్ చైర్మన్ నాగరిగారి ప్రీతమ్ కు పలువురు నాయకులు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఆదివారం రంగారెడ్డి జిల్లా కాంగ్రెస్ పార్టీ జనరల్ సెక్రటరీ తిరుమల శ్రీనివాస్ గౌడ్ (టైగర్ శీనన్న) కాంగ్రెస్ పార్టీ నాయకులు ఎర్ర శేఖర్ గౌడ్, కడారి బాలకృాఎష్ణ, మిత్రులు రాజ్ వర్మ, మానస్, నాని గౌడ్ తదితరులు పాల్గొనీ శుభాకాంక్షలు తెలిపారు.

# కళాకారులను మోసం చేస్తున్న బిఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీలు

**● తెలంగాణ కళాకారుల వేదిక వ్యవస్థాపకులు కామల్ల ఐలన్న ● కళాకారులను విస్మరించిన పార్టీలకు తగిన బుద్ధి చెబుతాం**

**● అధ్యక్షులు మోహన్ బైరాగి, ప్రధాన కార్యదర్శి వెంకటాచారి**



జవహర్ నగర్, మేజర్న్యూస్ః కళాకారులను బిఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీలు, ఉద్యమ సంస్థలు మోసం చేశాయని తెలంగాణ కళాకారుల వేదిక వ్యవస్థాపకులు కామల్ల ఐలన్న అన్నారు. జవహర్ నగర్ మున్సిపల్ కార్పోరేషన్‌లో తెలంగాణ కళాకారుల వేదిక సమావేశం జిల్లా కమిటి ఆధ్వర్యంలో ఆదివారం నిర్వహించారు. కళాకారుడు ఎర్రవల్లి శ్రీనివాస్ అధ్యక్షతన కార్యక్రమం జరిగింది. ఈకార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథివవిచ్చేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ..తెలంగాణ ఉద్యమంలో కళాకారుల పాత్ర ఎంతో కీలకమన్నారు. ప్రత్యేక రాష్ట్రం వచ్చాక కళాకారులను గత బిఆర్ఎస్ ప్రభుత్వం ఐదు వందల మందికి ఉద్యోగాలు ఇచ్చి మిగత వారిని రోడ్డుపాలు చేసిందని విమర్శించారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి సంవత్సరం అయిన కళాకారులను పట్టించుకున్న పాపానపోలేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రభుత్వం వెంటనే వృత్తిపరమైనటువంటి కళాకారులను ఆదుకోని అర్హులైన వారికి ఫెన్షన్ అందించాలని కోరారు. కళాకారులకు రూ. వెయ్యి కోట్ల నిధులు కేటాయించాలని డిమాండ్ చేశారు. అధ్యక్షులు మోహన్ బైరాగి, ప్రధాన కార్యదర్శి వెంకటాచారిలు మాట్లాడుతూ...కళాకారులను విస్మరించిన పార్టీలకు తగిన బుద్ధి చెబుతామన్నారు. ఎన్నికల ముందు అనేక వాగ్దాలు ఇచ్చి అధికారంలోకి వచ్చాక అమలు చేయకుండా నాట కాలు ఆడుతున్నారని మండిపడ్డారు. కళాకారులు సంఘటితంగా పోరాడాలని పిలుపునిచ్చారు. ప్రభుత్వం వెంటనే కల్చరల్ పాలసిని ప్రకటించి, అన్ని శాఖలలో కల్చరల్ కోటాను ఏర్పాటు చేసి ఉద్యోగాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈకార్యక్రమంలో రాచకొండ రమేష్, ఎర్ర మల్లేష్, నలిగంటి శరత్, విష్ణు, కిషోర్ తదితరులు పాల్గొన్నారు.



తెలంగాణ రాష్ట్ర ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్ నాగరి గారి ప్రియతం జన్మదినోత్సవాన్ని పురస్కరించుకొని ఆదివారం మర్యాదపూర్వకంగా కలిసి పుట్టిన రోజు శుభాకాంక్షలు తెలిపిన తెలంగాణ రాష్ట్ర ఓబిసి కన్వీనర్ పాతకోటి రామలింగం, మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా ఎస్సీ సేల్ ఛైర్మెన్ పత్తి కుమార్, ఉప్పల్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పాకాల రాజన్న,సింగం కిరణ్, సందీప్ గౌడ్ శ్రీనివాస్ గౌడ్‌లు **కాప్రా: మేజర్ న్యూస్**

# భగత్ సింగ్‌కు భారత రత్న ప్రకటించాలి

## ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర అధ్యక్ష ,కార్యదర్శి మణికంఠ రెడ్డి, పుట్ట లక్ష్మణ్ విజ్ఞప్తి



హిమాయత్ నగర్, మేజర్ న్యూస్ : ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర సమితి ఆధ్వర్యంలో భగత్ సింగ్, రాజ్ గురు, సుఖ్ దేవ్ ల 94వ వర్ధంతి సందర్భంగా రామ్ కోఠిలోని భగత్ సింగ్,రాజ్ గురు, సుఖ్ దేవ్ చిత్రపటాలకు ఆదివారం పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించడం జరిగింది. ఈ సందర్భంగా ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర అధ్యక్ష , కార్యదర్శి మణికంఠ రెడ్డి ,పుట్ట లక్ష్మణ్ మాట్లాడుతూ... భగత్ సింగ్ అంటేనే ఒక మండే అగ్నిగోళం, జ్వలించే నిప్పుకణిక దేశ స్వాతంత్ర్యం కోసం తన స్నేహితులు రాజ్ గురు, సుఖ్ దేవ్ లతో కలిసి బ్రిటిష్ వారికి వ్యతిరేకంగా ఉద్యమాలు కొనసాగించి,దేశ స్వాతంత్ర్యం కోసం పోరాడి ఉరికొయ్యను ముద్దాడారు. మర్చి 23, 1931 రాత్ర 7:30 గంటలకు అసువులు బాసారన్నారు. వారి స్పూర్తితో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఆవలంబిస్తున్న విద్యా వ్యతిరేక విధానాలపై విద్యార్థి, యువత పోరాడాలని పిలువునిచ్చారు., నూతన జాతీయ విద్యా విధానానికి, విద్యా కాషాయికరణ, విద్యా ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా పోరాటాలు కొనసాగించాలని, కేంద్ర ప్రభుత్వం భగత్ సింగ్ వర్ధంతి జయంతులను అధికారికంగా నిర్వహించాలని కోరారు. భగత్ సింగ్ జీవిత చరిత్రను పాఠ్యాంశాల్లో చేర్చాలని భగత్ సింగ్ ఆశయ సాధనకు నేటి విద్యార్థి లోకం కృాఎషి చేయాలని మణికంఠ రెడ్డి,లక్ష్మణ్ పిలువునివ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ హైదరాబాద్ జిల్లా అధ్యక్షుడు చైతన్య యాదవ్,రాష్ట్ర కార్యవర్గ సభ్యులు సామిడి వంశీవర్ధన్ రెడ్డి, ఎండీ అన్వర్, ★ నాయకులు హరీష్, అరుణ్, నాగుల జ్ఞానేశ్వర్ , ప్రవీణ్, నితీన్,హర్ష తదితరులు పాల్గొన్నారు

# మాకు దక్షిణ భారత దేశం కావాలి..హిందీ బాష మాకొద్దు

## ప్రొఫెసర్, డాక్టర్ పబ్బతి శ్రీకృష్ణ మాల మహానాడు జాతీయ అధ్యక్షులు



హైదరాబాద్ /మేజర్ న్యూస్ :ఈ దేశానికి వలస ద్వారా, ఇక్కడ బతకడానికి ఇతర దేశాలనుండి వొచ్చి, ఇక్కడే స్థిర పడ్డ ఆర్య జాతి ఈ దేశ మూల వాసులను వివిధ కులాల పేరుతో విభజించి, తమ మత పైత్యాన్ని భారతీయులపై బలవంతంగా రుద్దుతూ పెత్తనం చేయడాన్ని దక్షిణ బారతీయులు సహించరని, తమ ఆస్తిత్వన్ని కాపాడుకోవడానికీ, ఆచారాలను రక్షించుకోవాడానికి దక్షిణ భారదేశ ఏర్పాటు కావాలని, మాల మహానాడు జాతీయ అధ్యక్షులు, ప్రొఫెసర్, డా. పబ్బతి శ్రీకృాఎష్ణ డిమాండ్ చేశారు.ఒక్క రెండు రాష్ట్రలకు చెందిన హిందీ బాషను దేశమంతా రుద్దా లని ఆర్ ఎస్ ఎస్, బీజేపీ చేస్తుకున్న భారీ కుట్రలను దేశ ప్రజలు గమనించి, అడ్డుకోవాలని పిలువు నిచ్చారు. హిందీని విద్య రంగంలో బలవంతంగా ప్రవేశపెట్టే ప్రయత్నం బీజేపీ మానుకోవాలని, తమపై ఆధిపత్యం చేయడానికి దక్షిణ భారత ప్రజలు సహించరని గుర్తు చేశారు. దక్షిణ భారతం చెల్లీస్తున్న పన్నుల మొత్తాన్ని గుజరాత్, యూ పి, ఇతర ఉత్తర భారత దేశ బీజేపీ పాలిత ప్రాంతాలకు లక్షల కోట్లు డోసిపెడుతున్న కేంద్రం పై ఇక్కడి ప్రజలు తిరగబడనున్నారని, డాక్టర్ ఉదాహరించారు. దక్షిణ భరతం పై బీజేపీ విధానాలు పూర్తిగా వ్యతిరేకం గా ఉన్నాయంనారు. ప్రభుత్వ సంస్థలను తెగణమ్మి దేశాన్ని ప్రైవేట్ శక్తుల చేతుల్లో పెట్టేశారని, రిజర్వేషన్ లు ఎప్పుడో మాయం అయిపోయాయాని, గుర్తు చేశారు. మా సంపద, సంస్కృాఎతి, ఆచార వ్యవహారాలపైన పెత్తనం చేసేఅధికారం ఏ శక్తులకు ఇక్కడి ప్రజలు ఇవ్వరని, ప్రధానంగా బీజేపీ మతాన్ని, బాష ను అడ్డం పెట్టుకుని దక్షిణ భారత దేశం లోని ప్రజల ను, రాజకీయ పార్టీ లను నాశనం చేయడన్ని మేం తీవ్రంగా వ్యతిరేకస్తున్నామని స్పష్టం చేశారు. మాకు దక్షిణ భారత దేశం ఒక ప్రత్యేక దేశం గా విభజన చేయాలనీ మాల మహానాడు డిమాండ్ చేస్తున్నదని పబ్బతి కుండ బద్దలు కొట్టారు.

# ఒకేసారి ఎన్నికలపై ప్రకాశం అభివృద్ధి అధ్యయన సంస్థ సదస్సు




ముషీరాబాద్,మేజర్‌న్యూస్ ః ప్రకాశం అభివృద్ధి అధ్యయన సంస్థ ఆధ్వర్యంలో త్యాగరాయగానసభలో 'ఒక దేశం -ఒక ఎన్నికలు' అంశంపై సదస్సు నిర్వహించారు.బీజేపీ నేత మాజీ ఎమ్మెల్సీ ఎన్ .రాంచందర్ రావు ముఖ్యఅతిథిగా హాజరయ్యారు.ఒకే దేశం ఒకేసారి ఎన్నికలు జరగాలని ఇది నూరుశాతం మంచిదని అన్నారు.సంస్థ అధ్యక్షులు డాక్టర్ పి.మోహన్‌రావు ప్రసంగించారు.ఒకే దేశం ఒకే ఎన్నిక జరగడం వల్ల ప్రయోజనాలు, ఎదురయ్యే సమస్యలు, వాటిని అధిగమించేందుకు సూచనలు -అంశాలపై చర్చజరిగింది. రామచంద్రరావు మాట్లాడుతూ ఏకకాలంలో ఎన్నికలతో దుబారా ఖర్చున నివారణ, అవినీతి నిర్మూలన, పరిపాలనలో సుస్థిరత సాధ్యమవుతుందన్నారు. మోహన్‌రావు మాట్లాడుతూ ఏకకాల ఎన్నికల కోసం రాజ్యాంగసవరణ జరగాలన్నారు.సదస్సును శ్రీరాం ఆరాంభించారు. రాజకీయాలకతీతంగా ,సాధ్యాసాధ్యాలు,ప్రయోజనాలపై నిష్పక్షపాతంగా చర్చించేందుకు అవకాశః కల్పించామన్నారు. సుపరిపాలన,గ్రామస్వరాజ్యం సాధ్యమవ్వాలంటే ఏకకాలంలో ఎన్నికలు జరగాలని టంగుటూరి ప్రకాశంపంతులు ఆకాంక్షించారని అన్నారు. శాంతిభద్రతల సమస్య రాదని ,,రాష్ట్రశాసన సభ, పార్లమెంట్‌కు ఏకకాలంలో ఎన్నికలు జరగాలన్నదే ప్రకాశం కోరార ని అన్నారు.టంగుటూరి శ్రీరాం సంస్థ ప్రధానకార్యదర్శి (ప్రకాశం మనువడు)ఆరోజుల్లోనే ప్రకాశం పంతులు ఎన్నికల దుబార ఖర్చును గణనీయంగా తగ్గించేందుకు ఎన్నికల సంస్కరణలు తీసుకువచ్చారు. పాలకులు మారుతూ ఉంటే ఎన్నికలు జరుపుతూ ఉండటం వల్ల ఇబ్బంది అన్నారు. అనవరమైన ఎన్నికల ఖర్చును తగ్గిస్తేనే దేశం అభివృద్ధి అవుతుందన్నారు. ఈ కార్యక్రమంలో సంస్థ కార్యదర్శి నిరంజన్‌దేశాయ్, సభ్యులు సూర్యప్రకాశ్, రామమోహన్‌రెడ్డి, రాజశేఖర్ (సంయుక్త కార్యదర్శి), గిరిప్రసాద్‌శర్మ, ,చంద్రశేఖర్ (కర్నూల్ )ప్రసంగించారు. వాణీప్రదీప్ సంస్థ సభ్యురాలు పాల్గొన్నారు.


# ఈసీఐఎల్ ప్రాంగణంలో వాకర్స్‌కు నడక దారి చూపిస్తా : ఉప్పల్ ఎమ్మెల్యే




కాప్రా:(మేజర్ న్యూస్) : ప్రభుత్వ రంగ సంస్థ ఈసీఐఎల్ ప్రాంగణంలో ఉదయం వేళల్లో వాకర్స్ నడక కోసం అనుమతించేలా చూస్తానని ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి అన్నారు. ఆదివారం ఈసీఐఎల్ వాకర్స్ అసోసియేషన్ సభ్యులు ఉప్పల్ ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి ని సైనిక్ పురి లోని నివాసంలో కలుసుకొని తమ నడకదారికి విషయంపై తలెత్తి న సమస్యకు పరిష్కార మార్గం చూపాలని కోరారు.ఈ సందర్భంగా వాకర్స్ సమస్యపై సానుకూలంగా స్పందించి,త్వరలో ఈసీఐఎల్ సంస్థ సిఎండి అనురాగ్ కుమార్ తో మాట్లాడి అవసరమైతే మల్కాజ్గిరి ఎంపీ ఈటల రాజేందర్ దృాఎష్టికి సమస్యను మరోసారి తీసుకెళ్లి కనకదారికి అనుమతి లభించేలా చూస్తానని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో ఈసీఐఎల్ వాకర్స్ అసోసియేషన్ ప్రతినిధులు, సిసిఎస్ ప్రతినిదులు, పలువురు పాల్గొన్నారు

# ఘనంగా...మల్లన్న స్వామి కల్యాణం

## స్వామి వారి ఆశీర్వాదం తీసుకున్న కార్పొరేటర్ సునీతయాదవ్





మల్కాజిగిరి, మేజర్ న్యూస్: నగరంలోని మూసపేట్ యాదవ్ బస్తిలో మల్లన్న గుడిలో ఆదివారం నిర్వహించిన మల్లన్న స్వామి కళ్యాణానికి మౌలాలి డివిజన్ కార్పొరేటర్ గున్నాల సునీతశేఖర్ యాదవ్ ముఖ్య అతి థిగా హాజరై ఆశీర్వాదం తీసుకున్నారు. స్వామి వారి కళ్యాణానికి హాజరైన కార్పొరేట ర్ కు ఆలయ కమిటీ సభ్యులు కుమార్ యాదవ్, కృాఎష్ణాయాదవ్ లు ఘనంగా స్వాగతం పలికి, శాలువాతో సన్మానించి కృాఎతజ్ఞతలు తెలిపారు.

★ **శ్రీ సీతారాముల వారి కళ్యాణానికి ఆహ్వానం...** శ్రీరామనవమి రోజున మౌలాలి డివిజన్ పరిధిలోని ఎంజే కాలనీలో ప్రప్రధమంగా ప్రసాద్ చౌదరి ఆధ్వర్యంలో శ్రీ సీతారాముల వారి కళ్యాణ మహోత్సవం నిర్వహించను న్నారు. రాములోరి కల్యాణానికి హజరు కావాలని కోరుతూ ఆదివారం కాలనీ వాసు లు మౌలాలి కార్పొరేటర్ గున్నాల సునీత చంద్రశేఖర్ యాదవ్ దంపతులకు ఆహ్వాన పత్రికను అందజేశారు.

## చర్లపల్లి ఐజి కాలనిలో ఉచిత వైద్య శిబిరం ఏర్పాటు



కాప్రా: మేజర్ న్యూస్ : కాప్రా సర్కిల్ పరిధిలోని చర్లపల్లి డివిజన్ ఐజి కాలనీలో ఆదివారం ఏర్పాటు చేసిన ఉచిత వైద్య శిబిరానికి అనూహ్య స్పందన లభించిందని జిహెచ్ఎంసి స్టాండింగ్ కౌన్సిల్ మెంబర్, డివిజన్ కార్పొరేటర్ బొంతు శ్రీదేవి యాదవ్ తెలిపారు.ఈ ఉచిత వైద్య శిబిరంలో స్థానికులు,చుట్టూ ప్రక్కల కాలని వాసులు పెద్ద ఎత్తున హాజరై వైద్య పరీక్షలు చేయించుకున్నారని అన్నారు.సాధారణ పరీక్షలతో పాటు వివిధ భాగాలకు చెందిన కార్డియాలజీ ,పల్మనాలజీ, జనరల్ సర్జన్ ,ఈఎన్టి ,గైనిక్, న్యూరో, జనరల్ మెడిసిన్, ఆప్తమాలజిస్ట్, ఆర్థోపెటిక్, యూరాలజీ డాక్టర్లు పాల్గొని వైద్య శిబిరంలో పరీక్షలు నిర్వహించరాన్నారు. తెలిపారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ వెంకట్ రెడ్డి,పభ్రూగౌడ్, ముస్తాప్,కాంగ్రెస్ పార్టీ నాయకులు కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు

## ప్రత్యామ్నాయ బహుజన రాజకీయ పార్టీ ఆవిర్భావం



హిమాయత్ నగర్, మేజర్ న్యూస్ : అవినీతి రహిత పాలన ఏర్పాటుకై ప్రత్యామ్నాయ బహుజన రాజకీయ పార్టీనీ ఏర్పాటు చేశామని రాష్ట్ర అధ్యక్షుడు ప్రొఫెసర్ ప్రభంజన్ యాదవ్ అన్నారు. ఈ మేరకు ఆదివారం బషీర్బా గ్ ప్రెస్ క్లబ్లో ఆయన తాత్కాలిక రాష్ట్ర కమిటీని ప్రకటించారు. రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వద్దిరాజు స్వర్ణలత, ఉపాధ్యక్షులు డాక్టర్ వీరస్వామి, కోశాధికారి శేఖర్ గౌడ్, కార్యదర్శిలు బాలకృాఎష్ణ, వెంకట్, వికలాంగుల రాష్ట్ర కన్వీనర్ బడే సాబ్ తదితరులుగా ఎన్నుకున్నట్లు తెలిపారు. తమ పార్టీలో మహిళలకు 50 శాతం అవకాశాలు కల్పిస్తామని ప్రకటించారు. మహిళా బిల్లులో బీసీ మహిళలకు రిజర్వేషన్లు కల్పించాలని కేంద్రాన్ని కోరారు. ఆరు నెలల్లో లోకల్ కమిటీలను ఏర్పాటు చేయనున్నట్లు వెల్లడించారు. జనవరి 3న సావిత్రిబాయి పూలే జయంతిని పురస్కరించుకొని పార్టీ బహిరంగ సభ నిర్వహించనున్నట్లు తెలిపారు.

# ఆఫీసర్స్ కాలనీలో చలి వేంద్రాన్ని ప్రారంభించిన 'మైనంపల్లి'



మల్కాజిగిరి, మేజర్ న్యూస్: మౌలాలి డివిజన్ పరిధిలోని ఆఫీసర్స్ కాలనీలో ఆదివారం శ్రీజ హెల్పింగ్ హ్యాండ్స్ ఆధ్వర్యం లో ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని మల్కాజి గిరి మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హన్మంత రావు ప్రారంభించారు.




ఎండలు పెరిగిన తరుణంలో పాదచారులు, ప్రయాణికులకు చల్లటి మజ్జిగను అందచేసిన నిర్వాహకు లను మైనంపల్లి హన్మంతరావు ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో మౌలాలి డివిజన్ కాంగ్రెస్ అధ్యక్షుడు పోతుల వినోద్ యాదవ్ , సీనియర్ నాయకులు వెంకటేష్, పిట్టల నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

## సెంట్రల్ సర్కిల్ విద్యుత్ అధికారులతో విద్యుత్ సమస్యలపై సమీక్షా నిర్వహించిన ఎమ్మెల్యే కౌసర్‌మోహియుద్దీన్

సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ః శనివారం రాత్రి ఆకస్మాత్తుగా చిన్నపాటి వర్షంతోపాటు గాలి దుమారం వల్ల కార్వాన్ నియోజకవర్గంలో విద్యుత్ సరఫరాలో అంతరాయం నేలకున్న నేపథ్యంలో టిజిఎస్‌పిడిసిఎల్ హైదరాబాద్ సిటీ సెంట్రల్ సర్కిల్ ఎస్.ఈ. పి.వెంకన్న,మెహిదీపట్నం డివిజన్ డి.ఈ. టి.సుధీర్,గోల్కోండ ఆపరేషన్ ఏ.డి.ఈ. ఎం. మాధవరావు,ఏ.ఈ. ఆపరేషన్ షేక్‌పేట్ మహ్మద్ జాఫరమెహిదీపట్నం సిబిడి ఏ.డి.ఈ. సాయి మోహన్,గోల్కొండ సెక్షన్ ఇన్‌ఛార్జ్ ఏ.ఈ. లతో కార్వాన్ ఏమ్మెల్యే కౌసర్‌మోహియుద్దీన్ ఆదివారం ప్రత్యేకంగా సమీక్షా నిర్వహించారు. ఈ సమీక్షా సమావేశంలో ఏమ్మెల్యే రంజాన్ మాసం ముగింపు దశకు చేరుకుంటున్న నేపథ్యంలో విద్యుత్ సరఫరాకు ఏలాంటి అంతరాయం కలుగకుండా పూర్తి చర్యలు తీసుకోవాలని సూచించారు. గోల్కొండ,లంగర్‌హౌజ్,షేక్‌పేట్ సెక్షన్‌ల పరిధిలో తరచుగా విద్యుత్ సరఫరాలో అంతరాయం కలుగుతుందని,ఈ సమస్యను పరిష్కరించేందుకు తగిన చర్యలు తీసుకోవాలన్నారు.




## భగత్‌సింగ్ మనకు నిత్య స్ఫూర్తి : డాక్టర్ రవిశేఖర్‌రెడ్డి




అల్లాపూర్, మేజర్‌న్యూస్ : స్వతంత్రం కోసం 23ఏళ్ల వయసులోనే అలుపెరుగని పోరాటం చేసి యువ హృదయాలలో చెరగని ముద్ర వేసి ఉరికంబం ఎక్కి ప్రాణత్యాగం చేసిన విప్లవ వీరులు భగత్‌సింగ్ అని రాష్ట్ర యువజన కాంగ్రెస్ మాజీ అధికార ప్రతినిధి డాక్టర్ పివి రవిశేఖర్ రెడ్డి అన్నారు. అమరవీరుల దినోత్సవం, భగత్‌సింగ్ వర్ధంతిని పురస్కరించుకుని ఆదివారం పంజాగుట్ట డివిజన్ వెంకటరమణ కాలనీ భగత్‌సింగ్ యూత్ అసోసియేషన్ వారి పిలుపు మేరకు డాక్టర్ రవిశేఖర్ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొని భగత్‌సింగ్ విగ్రహానికి కొబ్బరి కాయకొట్టి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా రవిశేఖర్‌రెడ్డి మాట్లాడుతూ మనుషులను చంపగలరేమో కానీ వారి ఆదర్శాలను చంపలేరని, దేశంకోసం ప్రాణాలర్పించిన అమర వీరులకు ఘన నివాళులన్నారు. కార్యక్రమంలో అసోసియేషన్ ప్రెసిడెంట్ నర్సింగ్, సెక్రటరీ గంగులు, సభ్యులు నాగేష్, బాబులేష్, నాగేందర్, రెహాన్, నాగరాజు, భరత్ మోజెస్, అధిక సంఖ్యలో ప్రజలు పాల్గొన్నారు.

## అమ్మవారి అనుగ్రహంతో ప్రజలు సుఖ సంతోషాలతో ఉండాలి : కూన శ్రీశైలం గౌడ్



జీడిమెట్ల మేజర్ న్యూస్ : అమ్మవారి అనుగ్రహంతో నియోజకవర్గ ప్రజలు సుఖ సంతోషాలతో ఉండాలని మాజీ ఎమ్మెల్యే, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కూన శ్రీశైలం గౌడ్ ఆకాంక్షించారు. ఆదివారం కుత్బుల్లాపూర్ నియోజకవర్గం పరిధిలోని చింతల్ చెరువు లాల్ సాబ్ గూడలో శ్రీ శ్రీ కోటగుట్ట పెద్దమ్మ తల్లి 14వ వార్షికోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ వార్షికోత్సవ వేడుకలకు మాజీ ఎమ్మెల్యే, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కూన శ్రీశైలం గౌడ్ పాల్గొని, అమ్మవారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం వేదపండితుల ఆశీర్వచనల మధ్య అమ్మవారి ఆశీస్సులు పొందారు. ఈ సందర్భంగా కూన శ్రీశైలం గౌడ్ మాట్లాడుతూ శ్రీ శ్రీ పెద్దమ్మ తల్లి వార్షికోత్సవంలో పాల్గొనడం చాలా సంతోషంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ అధ్యక్షులు అంజయ్య గౌడ్, ప్రధాన కార్యదర్శి అశోక్ కుమార్, ఉపాధ్యక్షులు శ్రీనివాస్ యాదవ్, ట్రెజరర్ లక్ష్మణ్, సభ్యులు యాదయ్య, బాల చిత్తారి, నగేష్, కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# జననేతకు జన్మదిన శుభాకాంక్షలు

**- మెదక్ ఎంపీ ఎం రఘునందన్ రావుకు జన్మదిన శుభాకాంక్షలు**

**సత్కరించిన చెన్నమనేని ప్రవంతి**



కూకట్ పల్లి మేజర్ న్యూస్: మెదక్ పార్లమెంట్ సభ్యులు ఎం. రఘునందన్ రావుకు జన్మదిన సందర్భంగా భారతీయ జనతా పార్టీ నాయకులు అభిమానులు ఘనంగా సత్కరించారు. రంగారెడ్డి జిల్లా బిజెపి కార్యదర్శి చెన్నమనేని ప్రవంతి, బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు సురభి రవీందర్ రావు లు ఎంపీ రఘురానందన్ రావు ఘనంగా సత్కరించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.

ఈ సందర్భంగా ప్రజలకు సేవలు అందించడంలోనే నిజమైన ఆనందం ఉంటుందని మెదక్ పార్లమెంట్ సభ్యులు మాధవ లేని రఘునందన్ రావు అన్నారు.ప్రజలకు నిస్వార్థంగా సేవను అందించడంలోనే రాజకీయ నేతలకు ఆనందం ఉంటుందన్నారు. తాను మెదక్ పార్లమెంట్ సభ్యులుగా గెలుపొందిన తర్వాత ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేరుస్తూ ప్రజలు ఎదుర్కొంటున్న సమస్య మెట్రో రైలు సాధించడం జరిగింది విద్యార్థుల కోసం నవోదయ విద్యాలయాలు ప్రజా సమస్యలను పరిష్కరిస్తూ వెళుతున్నాను అన్నారు. రంగారెడ్డి జిల్లా బిజెపి కార్యదర్శి చెన్నమనేని ప్రవంతి మాట్లాడుతూ మెదక్ ఎంపీగా ఎం రఘునందన్ రావు గెలిచి చరిత్ర సృష్టించారని అన్నారు. ఎంపీ రఘునందన్ రావు కేవలం రాజకీయ నాయకుడు కాదని సామాజిక రాజకీయ విశ్లేషానికి ప్రతికగా సమాజంలో నెలకొన్న అసమానతలను రూపుమాపడానికి నిరంతరం కృషి చేసే నేత అని కొనియాడారు. ఎంపీ ఎం. రఘునందన్ రావు నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలు,అష్ట ఐశ్వర్యాలతో, బంధు, మిత్రుల తో కలిసి ఆనందంగా జీవించాలని , ప్రజా జీవితంలో తిరుగులేని నాయకుడిగా వెలుగొందాలని, మరిన్ని ఉన్నత పదవులు పొంది ప్రజాసేవకు మారుపేరుగా నిలువాలని కోరుకుంటున్నాము అని అన్నారు.

## రాష్ట్ర అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్‌కుమార్‌ను కల్సి ఉద్యోగుల సమస్యలను వివసించిన టి.ఎన్.జి.ఓ.రాష్ట్ర నేతలు



సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ః రాష్ట్ర అసెంబ్లీలో టి.ఎన్.జి.ఓ. కేంద్ర సంఘం అధ్యక్షులు మారం జగదీశ్వర్,రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ముజీబ్‌హుస్సేనీలు ప్రత్యేకంగా రాష్ట్ర అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్‌కుమార్‌నుకల్సి,ఉద్యోగుల సమస్యలమీద సుధీర్ఘంగా చర్చించిన తర్వాత త్వరలో రాష్ట్ర ముఖ్యమంత్రి ఏ.రేవంత్‌రెడ్డి దృష్టికి అన్ని సమస్యలను వివరించి, వాటి పరిష్కారానికి కృషి చేస్తానని తగిన హామీ ఇచ్చినందుకు రాష్ట్ర అసెంబ్లీ స్పీకర్‌గారికి ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలియజేస్తున్నట్లు టి.ఎన్.జి.ఓ. కేంద్రం సంఘం నేతలు తెలిపారు.

# మద్యం తాగి వాహనం నడుపుతున్న 389 మంది అరెస్టు



గచ్చిబౌలి,మేజర్ న్యూస్ : సైబరాబాద్ ట్రాఫిక్ పోలీసులు ప్రత్యేక ఎన్‌ఫోర్స్‌మెంట్ డ్రైవ్‌లో మద్యం తాగి వాహనం నడుపుతున్న 389 మందిని పట్టుకున్నారు. శుక్రవారం రాత్రి వివిధ ప్రాంతాల్లో డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీల్లో 389 మందిని పట్టుకున్నారు. సైబరాబాద్ కమిషనరేట్ పరిధిలోని మాదాపూర్, గచ్చిబౌలి, అల్వాల్, రాజేంద్రనగర్, శంషాబాద్, శంకర్‌పల్లి, మియాపూర్ తదితర ప్రాంతాల్లో ట్రాఫిక్ విభాగం తనిఖీలు చేపట్టింది. 315 ద్విచక్ర వాహనాలు, 13 త్రిచక్ర వాహనాలు, 59 నాలుగు చక్రాల వాహనాలు రెండు ట్రక్కులను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. ఈ మేరకు మద్యం సేవించి వాహనం నడుపుతున్న వారిపై కేసులు నమోదు చేశారు.మొత్తం 26 మంది మంది వ్యక్తుల రక్తంలో ఆల్కహాల్ గాఢత 500 %ఎస్త్ర/100 ఎశ్రీ% నుండి 500 %ఎస్త్ర/100 ఎశ్రీ% వరకు ఉందని,11 మంది %- 500 ఎస్త్ర/100 ఎశ్రీ% కంటే ఎక్కువ పట్టుబడిన వారందరినీ కోర్టు ముందు హాజరుపరుస్తామని ట్రాఫిక్ పోలీసులు తెలిపారు.

| PS WISE BOOKED CASES | |
|---|---|
| PS NAME | NO OF CASES |
| Madhapur Tr PS | 9 |
| Rajendra Nagar Tr PS | 12 |
| Shamshabad Tr PS | 14 |
| Gachibowli Tr PS | 10 |
| Shadnagar Tr PS | 20 |
| Chevella Tr PS | 21 |
| Narsingi Tr PS | 10 |
| Raidurgam Tr PS | 3 |
| Miyapur Tr PS | 61 |
| Kukatpally Tr PS | 21 |
| Balanagar Tr PS | 54 |
| Jeedimetla Tr PS | 41 |
| Alwal Tr PS | 36 |
| KPHB Tr PS | 22 |
| Medchal Tr PS | 33 |
| RC Puram Tr PS | 22 |

| Wheeler type | No of cases booked |
|---|---|
| 2 Wheeler | 315 |
| 3 Wheeler | 13 |
| 4 Wheeler | 59 |
| Heavy vehicle | 2 |
| Total | 389 |

| Age Based | |
|---|---|
| Age | No of cases |
| <18 | 0 |
| 18-20 | 6 |
| 21-30 | 143 |
| 31-40 | 160 |
| 41-50 | 55 |
| 51- 60 | 21 |
| 61 Above | 4 |

| Gender wise | | |
|---|---|---|
| MALE | FEMALE | TOTAL |
| 389 | 0 | 389 |

| BAC Count | No of cases booked |
|---|---|
| < 50 | 85 |
| 51-100 | 178 |
| 101-150 | 63 |
| 151-200 | 26 |
| 201-300 | 26 |
| 301-500 Above | 11 |




ఇటీవల కురిసిన వర్షానికి ఈస్ట్ ఆనంద్ బాగ్ డివిజన్ పరిధిలోని సత్తిరెడ్డి నగర్ లో రోడ్లన్నీ బురదమయమై స్థానికులు నడవ లేని పరిస్థితి ఏర్పడింది. సమాచారం అందు కున్న కార్పొరేటర్ వై. ప్రేమ్ కుమార్ ఆదివా రం ఆ కాలనీలో పర్యటించి బురదను క్లీనిం గ్ చేయించారు. ఈ కార్యక్రమంలో ఏఈ శ్రీకాంత్, కాలనీ వాసులు బలవంత రెడ్డి,శివ కుమార్, యాదగిరి,మధుసుధన్, సోమనా థం, నరసింహ, నరేందర్,కొమురయ్య, మహ్మద్ బేగ్ తదితరులు పాల్గొన్నారు. -మల్కాజిగిరి, మేజర్ న్యూస్

# ఉచితాలతో పాటు నాణ్యత ముఖ్యం : నిధి అగర్వాల్



సోమాజిగూడ/మేజర్ న్యూస్: పంజగుట్టలో ఏకాధి, లగ్జరీ సిల్వర్ జ్యువెలరీ బ్రాండ్ను ఆదివారం ఆ సంస్థకు బ్రాండ్ అంబాసిడర్ వ్యవహరిస్తున్న ప్రముఖ నటి నిధి అగర్వాల్ ముఖ్యఅతిథిగా హాజరై ప్రారంభించారు. ఆమె ప్రత్యేకమైన సిల్వర్ జ్యువెలరీ అనుభవన్ని నగర ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. లగ్జరీ సిల్వర్ జ్యువెలరీను అందుబాటు ధరల్లో అందించాలనే లక్ష్యంతో అత్యున్నత నాణ్యత గల కళాత్మకంగా తయారు చేయబడిన కలెక్షను అందిస్తూ, చేనేతలకు ప్రోత్సాహం అందించడంలో భాగస్వామ్యం కావడం శుభ పరిణామం అన్నారు. ఇది బంగారం కాకుండా స్వచ్ఛమైన వెండితో బంగారు నగల సొగసును, నైపుణ్యాన్ని, అందుబాటు ధరలో అందించడమే లక్ష్యంగా ఏకాధి ముందుకు సాగడం జరుగుతుందన్నారు. ప్రారంభోత్సవం సందర్భంగా సంస్థ, డైరెక్టర్స్ వేణు రాచకొండ, శివచరణ్ వుప్పలంచిలు దక్షిణ భారతదేశంలోని ప్రతి మహిళకు ప్రీమియం జ్యువెలరీ అందుబాటులోకి తేవడం మా లక్ష్యమన్నారు. బంగారం ధరలు పెరిగిన నేపథ్యంలో చాలా మంది వధువులు సంప్రదాయ బంగారు నగలను కొనుగోలు చేయడం కష్టంగా భావిస్తున్నారనీ తమ సంస్థ, మెటల్ మాత్రమే మారిన ప్రీమియం వెండి నగలని అందిస్తున్నట్టు ప్రకటిస్తూ ఇది ప్రతి వధువు కలలను నెరవేర్చుతుందని భావిస్తున్నట్లు తెలిపారు.

# కాలనీల అభివృద్ధిలో సంక్షేమ సంఘాల పాత్ర కీలకం : ఉప్పల్ ఎమ్మెల్యే



కాప్రా, మేజర్ న్యూస్ :కాలనీల అభివృఎద్ధిలో సంక్షేమ సంఘాల పాత్ర కీలకమని ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి అన్నారు. ఇటీవల ఏకగ్రీవంగా ఎన్నికైన చర్లపల్లి డివిజన్ మధురానగర్ సంక్షేమ సంఘం అధ్యక్ష కార్యదర్శులులతో పాటు కమిటీ సభ్యులు ఆదివారం ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డిని అయన నివాసంలో మర్యాద పూర్వకంగా కలిశారు. అనంతరం నూతనంగా ఎన్నికైన కాలనీ సంక్షేమ సంఘం అధ్యక్ష కార్యదర్శులు వంగ కొండల్ రెడ్డి, వాకిటి అనిలారెడ్డిల పాటు కమిటీ సభులను, ప్రతినిధులను ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి శాలువాతో సత్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాలనీ అభివృఎద్ధి కోసం అవసరమైన నిధులను మంజూరు అయ్యేలా చొరవ తీసుకుంటానని ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో చర్లపల్లి కాలనీల సమాఖ్య సిసిఎస్ అధ్యక్షుడు ఎంపల్లి పద్మా రెడ్డి, నాయకులు, మహేష్ గౌడ్, కృష్ణ, లింగం ,రాజశేఖర్ రెడ్డి, శ్రీనివాస్ , ఈశ్వర్, మంతు తదితరులు ఉన్నారు

# త్వరలోనే సమస్యలు పరిష్కరిస్తా - కార్పొరేటర్ వంగా మధుసూదన్ రెడ్డి



కర్మన్ ఘాట్, మేజర్ న్యూస్ :చంపాపేట్ డివిజన్ పరిధిలో కర్మన్ ఘాట్ ఓల్డ్ విలేజ్ శుభోదయ కాలనీ స్థానిక సమస్యలపై ఆదివారం చంపాపేట్ డివిజన్ కార్పొరేటర్ వంగ మధుసూదన్ రెడ్డి ని కలిశారు. కాలనీలో నెలకొన్న వివిధ సమస్యలను ఆయన దృాఎష్టికి తీసుకువచ్చారు . ప్రధానంగా సిసి రోడ్ పనులు వేగవంతంగా పూర్తి చేయాలనీ ,అవసరమైన చోట డ్రైనేజ్ లైన్ మరమ్మతులు పూర్తి చేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా వంగ మధుసూదన్ రెడ్డి మాట్లాడుతూ శుభోదయ కాలనీ లో దాదావు రూ. 1కోటి 70లక్షల రూపాయల వ్యయంతో చేపట్టే సిసి రోడ్ నిర్మాణ పనులు వేగవంతంగా పూర్తి చేస్తానని హామీ ఇచ్చారు. మహిళా భవన్, బస్తీ దవాఖాన ఏర్పాటుకు కృాఎషి చేయాలని శుభోదయ కాలనీ నందు అంగన్వాడి ఉన్న స్థలంలో మహిళా భవన్ బస్తీ దవాఖాన ఏర్పాటుకు కృాఎషి చేయాలని కోరారు. కాలనీలో ప్రజలందరికీ ఉపయోగపడే విధంగా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో శుభోదయ కాలనీ సభ్యులు కోయిలకొండ సునీల్, ఎరుకల విశ్వనాథ్ గౌడ్, గ్యారాల శ్రీకాంత్, హనుమంత రెడ్డి, భార్గవ్ చారి, నరేందర్, శివ, బాబు, పరమేశ్, నరేందర్ గౌడ్, శ్రీధర్ గౌడ్ వేణు గౌడ్ బసంత్ తదితరులు పాల్గొన్నారు.

# తప్పు మార్గంలో నడుస్తున్న యువతను మంచి మార్గంలో నడిపించాలి

## ప్రముఖ ఆధ్యాత్మిక వేత్త ఎల్లంరాజు త్యాగరాజు



నిజాంపేట్ మేజర్ న్యూస్ : ప్రస్తుత సమాజంలో విరుద్ధ పోకడలను అరికట్టి, తప్పుద్రోవ పడుతున్న యువతను మంచి మార్గంలో నడవడానికి హిందూ సాంప్రదాయాలు కట్టుబాట్లు ప్రచారం చేయడం ద్వారా మార్గం సుగమం చేయవచ్చని ప్రముఖ ఆధ్యాత్మిక వేత్త ఎల్లంరాజు త్యాగరాజు అన్నారు. ఆదివారం నిజాంపేట్ లోని శ్రీ అభయాంజనేయస్వామి వారి దేవాలయంలో శ్రీ కామాక్షి బ్రాహ్మణ సంఘం ఆధ్వర్యంలో శ్రీ విశ్వావసు నామ సంవత్సర ఉగాది పంచాంగ ఆవిష్కరణ కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమానికి ప్రముఖ ఆధ్యాత్మిక వేత్త ఎల్లంరాజు త్యాగరాజు, ప్రముఖ సినీనటులు సుబ్బరాయ శర్మలు ముఖ్య అతిథిలుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బ్రాహ్మణులు ఐకమత్యంగా ఉండి ఆదర్శంగా ఉండాలని కోరారు. ప్రముఖ హైకోర్టు న్యాయవాది చక్రవర్తి శ్రీ కామాక్షి బ్రాహ్మణ సంఘం చేయుచున్న అనేక సేవ కార్యక్రమాలను అభినందించారు. ఈ కార్యక్రమంలో ప్రముఖ పారిశ్రామిక వేత్త గర్నెపూడి రాధాకృాఎష్ణమూర్తి, ప్రముఖ బుల్లితెర నటులు జెఎల్ శ్రీనివాస్, వాణిజ్య పన్నుల నిపుణులు వారణాశి రామా వివేకానంద, శ్రీనాథ మహాకవి వారసులు డా. కావూరి శ్రీనివాస శర్మ, దైవం మాసపత్రిక మాజీ సంపాదకులు పవి సత్యాజీ, సంఘ అధ్యక్షులు ఎన్ వి ఎల్ నర్సింహారావులు ప్రసంగించారు. తొలుత హాజరైన ప్రముఖులను, కార్యవర్గ సభ్యులను తెన్నేటి శ్రీనివాస్ ఆహ్వానం పలికారు. సభకు వర్కింగ్ ప్రెసిడెంట్ రాళ్ళపల్లి కరుణాకర్ అధ్యక్షత వహించారు. ఈ కార్యక్రమానికి వ్యాఖ్యాతగా అనుసంధానకర్తగా సంఘ మహిళ ప్రధాన కార్యదర్శి మారేపల్లి భువనేశ్వరి వ్యవహరించారు. ఈ కార్యక్రమానికి సంఘ కార్యవర్గ సభ్యులు ఆర్. సుధాకర్, రామారావు, లక్ష్మీనారాయణ, సీతారామారావు, గొర్తి శ్రీనివాస్, మహిళా విభాగం పాలవూడి పార్వతి, కళ్యాణి, వెంకటరమణి, బాలపరమేశ్వరి, భవాని, కుమారి, జయశ్రీ, అనిత తదితరులు పాల్గొన్నారు.

# అగర్వాల్ సేవాదళ్ శ్రీ బాలాజీ మందిర్ ట్రస్ట్ వారి ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం

## ప్రారంభించిన ఎమ్మెల్యే గాంధీ,కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్





శేరిలింగంపల్లి,మేజర్ న్యూస్ : ఉచిత వైద్య శిబిరాలను ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని పీఏసీ చైర్మన్,ఎమ్మెల్యే ఆరెకవూడి గాంధీ అన్నారు. శేరిలింగంపల్లి డివిజన్ తారానగర్ లోని అగర్వాల్ సేవాదళ్ శ్రీ బాలాజీ మందిర్ ట్రస్ట్ వారి ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి శేరిలింగంపల్లి ఎమ్మెల్యే అరేఖపూడి గాంధీ, కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ ముఖ్య అతిథులుగా హాజరై ఉచిత శిబిరాన్ని ప్రారంభించారు. అనంతరం పీఏసీ చైర్మన్,ఎమ్మెల్యే గాంధీ,కార్పొరేటర్ రాగం మాట్లాడుతూ ఇక్కడి పరిసర ప్రాంత ప్రజలకు అగర్వాల్ సేవాదళ్ శ్రీ బాలాజీ మందిర్ ట్రస్ట్ అన్ని రకాల వైద్య సేవలతో కూడిన ఉచిత మెగా హెల్త్ క్యాంప్ ను ఏర్పాటు చేయడం అభినందనీయమని అన్నారు. ఈ ఉచిత మెగా వైద్య శిబిరంలో రక్త పరీక్షలు, బీపీ, షుగర్,గైనకలజీ,ఆర్థో,ఈసీజీ ,ఈ ఎన్ టి , పరీక్షలు, కంటి పరీక్షలు నిర్వహించి మందులను పంపిణీ చేశారు. ప్రజల ఇబ్బందులను గుర్తించి తగిన సేవలు అందించాలని సూచించారు. సమాజ శ్రేయస్సులో ప్రతిఒక్కరూ భాగస్వాములు కావాలన్నారు. ప్రజలకు అవసరమైన వైద్య సేవలు కోసం తనవంతు తోడ్పాటు అందిస్తున్నామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ విరేశం గౌడ్, నాయకులు రఘునాథ్ రెడ్డి, పాండు ముదిరాజ్,నరేందర్ బల్లా, అశోక్, రాజు,పురుషోత్తం తివారి, దినేష్ వైద్య సిబ్బంది కాలనీవాసులు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# చలివేంద్రం ఏర్పాటు చేయడం అభినందనీయం

## ఆకుల సతీష్



నిజాంపేట్ మేజర్ న్యూస్ : ఈ ఎండాకాలం ఎక్కువగా ఎండలు ఉండటంతో సామాన్యుల దాహార్తిని తీర్చాడానికి రానా, వారి మిత్ర మండలి ఆధ్వర్యంలో చలివేంద్రం ఏర్పాటు చేయడం అభినందనీయమని, సామాజిక సేవ చేసేందుకు ప్రతి ఒక్కరు ముందుకు రావాలని ఆకుల సతీష్ అన్నారు. ఆదివారం కుత్బుల్లాపూర్ అసెంబ్లీ పరిధిలో జగద్గిరిగుట్ట నందు ఆర్జీకే కాలనీ చెందిన లానా ఆధ్వర్యంలో మానవసేవే మాధవ సేవ నమ్మకంతో ఉన్నదాంట్లో కొంత ఖర్చు పెట్టి వేసవి నందు ప్రజల దాహార్తిని తీర్చడానికి చలివేంద్రం ఏర్పాటు చేసారు. ఈ చలివేంద్రాన్ని ఆకుల సతీష్, నల్ల జయశంకర్ గౌడ్ పాల్గొని ప్రారంభించడం జరిగింది. అనంతరం వారు మాట్లాడుతూ ఆర్థిక స్థోమత అంతంత మాత్రమే ఉన్న లానా వారి మిత్రమండలి చందాలు వేసుకొని ప్రజలకి రోజు త్రాగునీరు, మజ్జిగ అందించడానికి ఏర్పాటు చేసి ఎందరికో ఆదర్శంగా నిలుస్తున్నారని తెలిపారు. ఈ చలివేంద్రాన్ని ప్రజలందరూ వినియోగించుకోవాలన్నారు. ఇలాంటి కార్యక్రమాలు చేపట్టిన జగద్గిరిగుట్ట రాజీవ్ గాంధీ కాలనీ రానా, వారి మిత్ర మండలిని అభినందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో అరుణ్ రావు, ఆర్జీకె ప్రజలు పాల్గొన్నారు.

# భగత్ సింగ్ స్ఫూర్తితో దేశభక్తిని అలవరచుకోవాలి

## -మాజీ కార్పొరేటర్ నామన శేషుకుమారి



అమీర్ పేట,మేజర్ న్యూస్: ప్రతి భారతీయుడు భగత్ సింగ్ స్ఫూర్తితో దేశభక్తిని అలవరచుకోవాలని అమీర్ పేట డివిజన్ మాజీ కార్పొరేటర్ నామన శేషుకుమారి అన్నారు.అమీర్ పేట డివిజనులోని సత్యం థియేటర్ చౌరస్తాలో ఆదివారం జరిగిన భగత్ సింగ్ వర్ధంతి కార్యక్రమానికి ఆమె హాజరయ్యారు.సిక్కు సోదరులతో కలిసి భగత్ సింగ్ విగ్రహానికి ఘనంగా నివాళులు అర్పించారు.అనంతరం శేషుకుమారి మాట్లాడుతూ దేశ స్వాతంత్ర్యం కోసం చిరునవ్వుతో ఉరికంభం ఎక్కిన వీరుడు భగత్ సింగ్ అని కొనియాడారు.చిన్న వయసులోనే బ్రిటీషర్ల గుండెల్లో రైళ్ళు పరిగెత్తించిన యోధుడని గుర్తు చేసుకున్నారు.దేశం పట్ల అమితరసాధ్యమైన గౌరవం, భక్తి, స్వాభిమానం కలిగిన భగత్ సింగ్ నేటి యువతకు ఆదర్శమని తెలిపారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు అశోక్ యాదవ్, కూతురు నరసింహ, కట్ట బలరాం, గురుద్వార కమిటీ అధ్యక్షుడు దర్శన్ సింగ్, సుమిత్ సింగ్, జగత్ సింగ్, బిఆర్ఎస్ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# శిల్పారామంలో భాగవతుల రామ కోటయ్య శతాబ్ది ఉత్సవాల ముగింపు వేడుకలు

## అలరించిన కూచిపూడి నృత్య ప్రదర్శనలు





కొండాపూర్,మేజర్ న్యూస్ : వారాంతపు సాంస్కృతిక కార్యక్రమాలలో భాగంగా మాదాపూర్ శిల్పారామంలో ఆదివారం ప్రొఫెసర్ భాగవతుల సేతురాం ఆధ్వర్యంలో ప్రముఖ కూచిపూడి నాట్య గురువులు భాగవతుల రామ కోటయ్య శతాబ్ది ఉత్సవాల ముగింపు వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రదర్శించిన కూచిపూడి నృత్య ప్రదర్శనలో అడుగులు, కౌతం, నమశ్శివాయతేయ్, రామాయణ శబ్దం, జనుత శబ్దం, యనగా మనసు, జయలక్ష్మి, కొమ్మురో, తరంగం, భామాకలాపం అంశాలను లక్ష్మి భావన, శ్రీకృతి, ధన్యశ్రీ, శివాంజలి,శృతి, అన్విక, వైష్ణవి, చార్వి కళాకారులూ ప్రదర్శించి మెప్పించారు.

# మామిడి సాహితీ వైభవాన్ని పరిచయం చేస్తున్న - జల!




ముషీరాబాద్/ రవీంద్రభారతి మేజర్ న్యూస్ : కవి డాక్టర్ మామిడి హరిక్రిష్ణ తో యువ కవి తగుళ్ల గోపాల్ మూడున్నర గంటలపాటు చేసిన ముఖాముఖి ని 95 పేజీల పుస్తకంగా వెలువడింది.ఈ కవిత్వపు ముచ్చట్లను జల- పేరుతో తీసుకు వచ్చారు.సుషుప్తి నుంచి..ఒంటరీకరణ. ఊరికిపోయిన యాళ్ళ..మూడు భిన్న దశలు అని గోపాల్ పేర్కొన్నారు.అభివ్యక్తిలో ఒక్కో దశలో ఎన్నో పరిణామాలు కన్పిస్తాయన్నారు. వస్తువు శిల్పం లో వచ్చిన మార్పును ఈ కవిత్వాల్లో కన్పిస్తుందని గోపాల్ పేర్కొన్నారు అధ్యయనం తెలంగాణ తనం మామిడి లో కన్పిస్తాయని గోపాల్ తెలిపారు.మన తాత్వికత లోని సాంద్రత మన అధ్యయనం లోని దార్శనికత కాల్పనికట వాస్తవికత ఓ చోట కుప్పగా కన్పించడం ఇలాంటి విమర్శ పుస్తకాలవల్ల మనకు మనం తేటగా ఎదురవుతామని మామిడి పేర్కొన్నారు.రవీంద్ర భారతికి గ్రామేణజీవ కళను మామిడి తెచ్చారని గోపాల్ పేర్కొనడం విశేషం.ఓ జ్ఞాన ప్రవాహం వెనుక బతుకు మూలలను వెతికే ప్రయిత్నం జల- పుస్తకం చేసింది.జమిలి సాహిత్య వేదిక మామిడికి ఇస్తున్న కృతజ్ఞతాంజలి గా ఈ పుస్తకం రూపు దిద్దుకుంది.తెరమీద కథకు దారితీసిన తెర వెనుక కథను లోచూపును ఈ ముఖాముఖీ తెలుపుతుంది.

# కురుమ సంఘం అభివృద్ధికి శక్తివంచన లేకుండా కృషి చేస్తున్నా-ఎమ్మెల్సీ యెగ్గే మల్లేశం.




అబిడ్స్ జోన్ ఇన్‌ఛార్జీ,మేజర్‌న్యూస్ః రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న కురుమ కులస్థుల సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని చేపట్టి,సంఘం ఏన్నికలను ఎంతో పారదర్శంగా చాలా పకడ్బందిగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలంగాణ రాష్ట్ర కురుమ సంఘం అధ్యక్షులు,ఏమ్మెల్సీ యెగ్గే మల్లేశం అన్నారు. ఆదివారం ముస్లీంజంగ్ వంతెనవద్దగల రాష్ట్ర కురుమ సంఘం భవనం ప్రధాన కార్యాలయంలో జంట నగరాల కురుమ సంఘం నేతృత్వంలో కురమల సభ్యత్వ నమోదు కార్యక్రమానికి యెగ్గే మల్లేశం ముఖ్య అతిథిగా విచ్చేసి ప్రసంగించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగానున్న నియోజకవర్గాలవారిగా,మండల,గ్రామాలవారిగా కురుమల సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని నిర్వహించి,అనంతరం జంట నగరాలు,రాష్ట్ర ఏన్నికలు,నిర్వహిస్తున్నట్లు ఆయన చెప్పారు. సంఘం ఏన్నికలను పారదర్శకంగా నిర్వహించేందుకు ప్రత్యేకంగా ఏన్నికల అధికారిని నియమించడం జరుగుతుందని,సభ్యత్వ నమోదు పుస్తకాలను పదాధికారులు,స్వీకరించి, నమోదు కార్యక్రమాన్ని పెద్ద ఏత్తున నిర్వహించి, విజయవంతం చేయాలని ఆయన కోరారు. రాష్ట్ర కురుమ సంఘం భవనంలో నిరుపేద విద్యార్థులకోసం వసతి గృహాన్ని ఏర్పాటు చేసినట్లు ఆయన గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బంగారి నారాయణ,రాష్ట్ర నాయకులు కె. నరసింహ,సి. శ్రీకాంత్,కట్ట మల్లేశం,ఏక్కాల కన్న,కొండలరాజు, నర్సా వినోద్‌కుమార్,బి.పుష్ప,నగేష్, టి. అరుణ్‌కుమార్,టి. బాలమణి,ఎం.విజయ, శ్యామల,సి.శైలేందర్,సి.రాఘువేందర్, సి. శ్యామ్‌రావు, కాలే అమర్‌నాథ్ తదితరులు పాల్గొన్నారు.

# భగత్ సింగ్ వర్ధంతి



బోలాక్పూర్ డివిజన్లోని బొలక్ పూర్ హౌస్ దగ్గర సాహిత్ భగత్ సింగ్ వర్ధంతి సందర్భంగా బిఆర్ఎస్ డివిజన్ అధ్యక్షుడు వై శ్రీనివాసరావు ఆధ్వర్యంలో ముషీరాబాద్ శాసనసభ్యులు ముఠా గోపాల్ ముఖ్యఅతిథిగా పాల్గొని విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించారు ఈ కార్యక్రమంలో యువ నాయకుడు ముఠా జయసింహ, గోక నవీన్, బొలక్పూరు నవీన్, ముచుకుర్తి ప్రభాకర్, శంకర్ ముదిరాజ్, కేం సాయి, శివ, మహేష్, భీమ్, బబ్లు, తదితరులు పాల్గొన్నారు **:ముషీరాబాద్ మేజర్ న్యూస్**

# అనారోగ్య బాధితులకు వరం సీఎం రిలీఫ్ ఫండ్

## -రాష్ట్ర ఫుడ్ కమిషన్ చైర్మన్ గోలి శ్రీనివాస్ రెడ్డి



ఆమనగల్లు, మేజర్ న్యూస్ (మార్చ్ 23 )అనారోగ్య బాధితులకు వరం లాంటిది ముఖ్యమంత్రి సహాయనిధి అని రాష్ట్ర ఫుడ్ కమిషన్ చైర్మన్ గోలి శ్రీనివాస్ రెడ్డి చెప్పారు. ఆమనగల్లు మున్సిపాలిటీ పరిధిలోని పెంట తండాకు చెందిన జటావత్ రవి కి ముఖ్యమంత్రి సహాయనిధి నుండి మంజూరైన 18 వేల రూపాయల ఆర్థిక సహాయం చెక్కును ఆదివారం ఆయన బాధితునికి అందజేశారు. అనంతరం మాట్లాడుతూ దేశంలో ఎక్కడా లేని విధంగా పేద మధ్య తరగతి కుటుంబాల ఆరోగ్య రక్షణ కోసం రాష్ట్రంలో అమలు చేస్తున్న సీఎం రిలీఫ్ ఫండ్ ఎంతగానో తోడ్పాటునందిస్తుందని ఆయన తెలిపారు. అనారోగ్యాల బారిన పడిన నిరుపేదలు ఆసుపత్రి ఖర్చుల నిమిత్తం ముఖ్యమంత్రి సహాయ నిధిని సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ గ్రామ అధ్యక్షుడు శంకర్ నాయక్,మాజీ మున్సిపల్ కౌన్సిలర్ రాములు నాయక్,ఆమనగల్లు మార్కెట్ కమిటీ మాజీ డైరెక్టర్ సురమల్ల సుభాష్,తలకొండపల్లి మండల బిఅర్ఎస్ వర్కింగ్ ప్రసిడెంట్ చంద్ర శేఖర్ రెడ్డి, బిఆర్ఎస్వీ నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి సుమన్ నాయక్, జి ఎస్ ఆర్ యువసేన నాయకులు బన్నె శేఖర్, చలిచీమల సతీష్, ఆమనగల్లు మున్సిపాలిటీ బిఆర్ఎస్ పార్టీ కార్యదర్శి వడ్డేమోని శివకుమార్, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## ప్రేమించిన అమ్మాయి చనిపోయిందని...

# భవనంపెనుండి దూకి ఆత్మహత్యాయత్నం

షాద్‌నగర్, మేజర్‌న్యూస్ (మార్చి 23): ప్రేమించిన అమ్మాయి చ నిపోవడంతో మనస్థాపానికి గురై తాను కూడా తనువు చాలించాలని అనుకున్నాడు. తన ప్రేయసి లేని జీవితం తనకు వ్యర్ధమని బావించి తాను ఉంటున్న హాస్టల్ భవనం పై నుండి దూకి ఆత్మహత్యయత్నానికి పాల్పడిన సంఘటన ఆదివారం షాద్‌నగర్ పట్టణంలో చోటుచేసుకుంది. ఈ ఘటనకు సంబందించిన వివరాలిలా ఉన్నాయి. వికారాబాద్ జిల్లా కుల్కచర్ల మండలం అనంతసాగర్ గ్రామానికి చెందిన చందు షాద్‌నగర్ పట్టణంలోని సీఎంఆర్ షాపింగ్ కాంప్లెక్స్ సమీపంలోని ప్రైవేటు హాస్టల్ లో ఉంటూ ఇంటర్ పరీక్షలు పూర్తి చేశాడు. అయితే ఇంటర్మీడియట్ పరీక్షలు ముగిసిన తరువాత చందు స్వగ్రామానికి వెల్లకుండా హాస్టల్‌లోనే ఉంటున్నాడు. ఈ నేపథ్యంలోనే ఆదివారం హాస్టల్ గదిలో ఉన్న ఫ్యాన్‌కు ఉరి వేసుకోవాలని ప్రయత్నం చేసిన చందు అందుకు వీలుకాక పోవడంతో హాస్టల్ భవనం పై నుండి కిందకి దూకి ఆత్మహత్యకు పాల్పడ్డాడు. ఇది గమనించిన సెక్యూరిటీ సిబ్బంది వెంటనే గాయపడిన చందును చికిత్స నిమిత్తం ఆసుపత్రికి తరలించారు. ఇదిలా ఉండగా చందు ప్రేమించిన అమ్మాయి నెల రోజుల ముందు చనిపోవడంతో మానసికంగా తన తమ్ముడు క్షోభకు గురయ్యాడని, ఆమె జా పకాలు మరచిపోలేకనే చందు భవనంపై నుండి దూకి ఆత్మహత్యయత్నానికి పాల్పడ్డాడని చందు అన్న విష్ణు షాద్‌నగర్ పోలీసులకు ఫిర్యాదు చేశాడు. ఈ మేరకు కేసు నమోదు చేసిన పోలీసులు దర్యాప్తు జరుపుతున్నారు.